1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
శనివారం | జులై 06, 2024 | www.navatelangana.com

ట్రిబుల్ ఐటీకి మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్

మిర్యాలగూడ మండలం తుంగపహడ్ మోడల్ స్కూల్‌కు చెందిన ఐదుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీ బాసరకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ దీన సుజాత శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలకు చెందిన డి వెంకటేష్, డి శ్రీరామ్, ఆర్ సాయి, జె శ్రీజ, డి మోహన్ చరణ్‌లు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాసర ట్రిపుల్ ఐటికి ఎంపిక కావడంతో ఉపాధ్యాయులు అభినందించారు.

పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్



పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ శ్రీకాకుళం సుజాత అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు చెనగని రాజశేఖర్, వంటపాక నక్షత్, గోలి నరేందర్, పందిరి సతీష్, వంటపాక యాదగిరి, రాకేష్ కళ్యాణ్, మీతిన్ తిరుమలేష్, జనార్ధన్, సుదర్శన్, శ్యామ్ పాల్గొన్నారు.

పార్లమెంటులో కనీసం మద్దతు ధర గ్యారంటీ చట్టం చేయాలి



- రైతు సంఘం నిరసన కార్యక్రమంలో ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు గ్యారెంటీ చట్టం పార్లమెంటులో చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. కేంద్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం రైతు సంఘం ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని సుభాష్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో అధికారులు ఉన్న బిజెపి ప్రభుత్వం గత పదేళ్ల కాలంలో అనేక రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చిందని వ్యవసాయాన్ని సంక్షోభంలో పెట్టేందుకు కుట్రలు చేస్తుందని ఆరోపించారు. రైతు వ్యతిరేక విధానాలను తిపికొట్టేందుకు ఢిల్లీ రైతన్న ఉద్యమం జరిగిందని చెప్పారు. రైతులు చేసిన పోరాటానికి మోడీ దిగివచ్చి రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఆ చట్టాలను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ పోరాటంలో ఇచ్చిన హామీలను మోడీ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆ పోరాటంలో రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు. పోరాటంలో చనిపోయిన రైతుల కుటుంబాలకు ఎక్స్గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలన్నారు. రైతులకు రుణ విమోచనం చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి, రైతులపై కారు నడిపి వారి మృతికి కారుకుడైన కేంద్ర మంత్రి కొడుకు పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలన్నారు. రైతులతో పాటు కౌలు రైతులను కూడా రైతు భరోసా ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి బండ శ్రీశైలం, కుంభం కృష్ణ రెడ్డి, నన్నూరి వెంకటరమణారెడ్డి, ఎండి. సలీం, వి. నారాయణ రెడ్డి, రాములు, బుచ్చిరెడ్డి, అశోక్ రెడ్డి, మల్లం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తిప్పర్తి మండలంలో...

రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు గ్యారెంటీ చట్టం పార్లమెంటులో చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నన్నూరి వెంకటరమణ రెడ్డి డిమాండ్ చేశారు. తిప్పర్తి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో అధికారులు ఉన్న బిజెపి ప్రభుత్వం గత పదేళ్ల కాలంలో అనేక రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చిందని వ్యవసాయాన్ని సంక్షోభంలో పెట్టేందుకు కుట్రలు చేస్తుందని ఆరోపించారు. రైతు వ్యతిరేక విధానాలను తిపికొట్టేందుకు ఢిల్లీ రైతన్న ఉద్యమం జరిగిందని చెప్పారు. రైతులు చేసిన పోరాటానికి మోడీ దిగివచ్చి రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఆ చట్టాలను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ పోరాటంలో ఇచ్చిన హామీలను మోడీ ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. ఆ పోరాటంలో రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మన్నెం బిక్షం, సిఐటియు మండల కన్వీనర్ భీమగాని గణేష్, మండల నాయకులు నరల వెంకన్న, పరమేష్, మధు, శివ, విరయ్య, నవిన్, సైదులు, పరశురాములు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలి

- కలెక్టర్ నారాయణరెడ్డి
- అటెండెన్స్ రిజిస్టర్లు, మందులు, ఇతర సౌకర్యాల పరిశీలన

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ప్రభుత్వ డాక్టర్ల కు సూచించారు. శుక్రవారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న పానగల్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని మందులను, అటెండెన్స్ రిజిస్టర్ ను, సౌకర్యాలను, ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్, వార్డులను పరిశీలించారు. ఆసుపత్రి ముందు ఓపెన్ డ్రైనేజ్ వల్ల వర్షాకాలంలో నీరు చేరి ఆసుపత్రిలో ఇబ్బంది కలుగుతున్నదని స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా, తక్షణమే చర్యలు తీసుకొని నీరు చెరకుండా చూడాలని మున్సి పల్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఆసుపత్రికి వచ్చిన గర్భిణీ స్త్రీ తో మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా ఉన్నాయని? ఎన్నో నెల ప్రెగ్నెన్సీ అని అడిగారు. జాగ్రత్తగా మందులు వాడాలని పౌష్టికాహారం తీసుకోవాలని ఆమెకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి వైద్యులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలన్నారు. ఆయన వెంట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఇన్‌చార్జి అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ వేణుగోపాల్ రెడ్డి, ఆసుపత్రి వైద్యాధికారి రూపిక, కో-ఆర్డినేటర్ బిక్షం తదితరులు ఉన్నారు.

వికలాంగులకు సర్టిఫికెట్ల అందజేత

ట్రాన్స్‌జెండర్ స్వయం ఉపాధి శిక్షణా తరగతులు ముగించుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి చేతుల మీదుగా 26 మంది వికలాంగులు ట్రాన్స్ జెండర్స్‌కి సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం ఉపాధి నైపుణ్య శిక్షణ అవకాశాలను పెంపొందించడం కోసం నేషనల్ ఇన్స్టిట్యూషన్ ఫర్ హాస్పిటల్ మేనేజ్మెంట్ (NITHM) హైదరాబాద్ వారి సహకారంతో తెలంగాణ ప్రభుత్వం సుమారుగా రూ. 10 లక్షలు వెచ్చించి వీరికి స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం కోసం వివిధ రంగాల్లో వారికి నైపుణ్యం ఇచ్చి ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని సక్కుబాయి, అదనపు జిల్లా సంక్షేమ అధికారి వేణు, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి, ట్రాన్స్ జెండర్ నందిని, తనుశ్రీ, సితార ,తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు జీతాలు చెల్లించే వరకు
సమ్మె విరమించేది లేదు

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి



నవతెలంగాణ-చండూరు

మున్సిపల్ కార్మికుల జీతాలు చెల్లించే వరకు సమ్మె విరమించేది లేదు అని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు.శుక్రవారం చండూరు మండల కేంద్రంలో మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె ఐదవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పెంచిన వేతనాలు అమలు చేయకపోవడం వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. చండూరు మున్సిపాలిటీలో జీతభత్యాలు కోటి నాలుగు లక్షలు అవుతున్నాయని, దీనికి సరిపడా బడ్జెట్ కు కేటాయింపులు లేవని, అందుకు చండూరు పాలకవర్గం, అధికారులు ఈలోపు సరిదిద్దుకునే చర్యలు తీసుకోని కార్మికులను ఆదుకోవాలన్నారు. నాలుగు మాసాల నుండ ి కార్మికులకు వేతనాలు లేకపోవడంతో పస్తులు ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. పారిశుధ్యం శుభ్రం చేస్తున్న వారిలో అత్యధికంగా దళితులు, వెనుకబడిన తరగతులు వారు కాబట్టి నెల నెల జీతాలు చెల్లించే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ తొమ్మిది మాసాల నుండి కట్టకపోవడం వల్ల అధికారుల నిర్లక్ష్యం కారణంగా కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని వారు తెలిపారు. జీవో నెంబర్1037లో ప్రతిపాదించిన మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సేవలను థర్డ్ పార్టీకి అప్పజెప్పాలని నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటిశంకర్, సీఐటీయూ జిల్లాసహాయ కార్యదర్శిఏర్పుల యాదయ్య, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులుబొట్టు శివకుమార్, జిల్లా నాయకులు మోగుదాల వెంకటేశం, సీఐటీయూ సీనియర్ నాయకులుచిట్టి మల్ల లింగయ్య, చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ గౌడ్, మున్సిపల్, వర్కర్స్అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి కత్తుల సైదులు, ఉపాధ్యక్షులు నల్లగంటి లింగస్వామి, నాగరాజు, చంద్రయ్య, రవమ్మ, కలమ్మ, అలివేలు, రజిత, ఎల్లమ్మ, బక్కమ్మ, దానయ్య, యాదయ్య, జంగయ్య పాల్గొన్నారు.



ఒలంపియాడ్‌లో శిష్య పాఠశాల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్‌లో 2023- 24 సంవత్సరంలో నిర్వహించిన పరీక్షలో శిష్య పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర స్థాయిలో ఎం అక్షరరెడ్డి రాష్ట్ర స్థాయి డ్రాయింగ్ కాంపిటీషన్ 4వ ర్యాంకు సాధించారు. పి.సాకేత్ భగత్‌నందన్ రాష్ట్ర స్థాయి 14వ ర్యాంకుతోపాటు ఎక్సలెంట్ మెడల్ అవార్డుతోపాటు రూ.1000 నగదు పారితోషకం పొందారు. పి.యశ్విత 17వ ర్యాంకు, పి.లిఖిత్ 28వ ర్యాంకు, సహర్ష్ 20వ ర్యాంకు సాధించినట్లు వీరితోపాటు జె. శ్రీజ, పి.నిర్వన, సహర్ష్ రక్షిత, ఎస్‌కె.ఆయిష, కిరణ్మయి, వెంకట్‌లు క్లాస్ టాపర్‌గా నిలిచినట్లు స్కూల్ ఛైర్మన్ అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.వీరితోపాటు సిల్వర్ మెడల్‌ను ఎం.నయన్ కార్తీకేయ, జి.లక్ష్మీ ప్రసన్న, ఎస్‌కె.అయిషా, జి. ప్రణతి, ఎం. అభిలాష్‌రెడ్డిలు సాధించినట్లు తెలిపారు. కె.రిషి, భవ్యశ్రీ, లక్ష్మీప్రసన్న రజత పతకాలను సాధించినట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయనతోపాటు ప్రిన్సిపాల్ అలుగుబెల్లి శిరీష, ఉపాధ్యాయులు అభినందించారు.

సీజనల్ వ్యాధుల నివారణా చర్యలు చేపట్టాలి

- సీపీఐ(ఎం) డిమాండ్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టర్



వర్షాకాలం వాతావరణంలో వస్తున్న మార్పులకు వచ్చే సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి ఎండి సలీం డిమాండ్ చేశారు. శుక్రవారం సుందరయ్య భవన్ లో ఆ పార్టీ నల్లగొండ పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ సరిగ్గా లేక దోమలు పెరిగిపోతున్నాయని తద్వారా మలేరియా, డెంగ్యూ తదితర విష జ్వరాల బారిన ప్రజలు పడుతున్నారని అన్నారు. ప్రజారోగ్య శాఖ, మున్సిపల్ అధికారుల సమన్వయంతో రోడ్లపై ఉన్న మురికిగుంటలు పూడ్చాలని, డ్రైనేజీలలో ఆయిల్ బాల్స్ వేయడంతో పాటు వార్డులలో పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం తొలగించడానికి చర్యలు చేపట్టాలని కోరారు. వార్డుల వారిగా ప్రజావాణి చేపట్టి దరఖాస్తులు స్వీకరించడం అభినందనీయమని అన్నారు. వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ చేసి వెంటనే పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్తు జీరో బిల్లు, గ్యాస్ సబ్సిడీ ఇందిరమ్మ ఇండ్లు పెన్షన్లు రేషన్ కార్డులు మహిళలకు 2500 తదితర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయని ఎడల ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

నవతెలంగాణ- నార్కట్‌పల్లి



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఏపీ లింగోటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాశయ్య పేర్కొన్నారు. క్లీన్ హోం -గ్రీన్ హోం ప్రోగ్రాం ఆర్గనైజర్ ఆదిమల్ల మనిరాజు ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని ఏపి లింగోటం గ్రామంలో గల జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు , ఉపాధ్యాయుల చేత మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత దానిలో భాగంగా ప్రతి ఒక్కరము కనీసం ఒక చెట్టు నాటి పెంచి సంరక్షించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, ఎఫ్సీబా, వినోద, పద్మావతి, ఆర్.సత్యనారాయణ, సత్యనారాయణ, హరి వర్ధన్ రెడ్డి, భాస్కర్, రమణారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



పలుకుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు శ్రీకాకుళం సజాత, మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డుకు చెందిన తుగరవెల్లి రాములు, బాబన్ సాహెబ్ గూడెం కు చెందిన జలోద్దిన్ అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం మృతదేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా ప్రమాదవశాత్తు గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కొండ సైదులు పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

సీఎస్‌సీ ద్వారానే మీ సేవ కేంద్రాలను ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో మీసేవ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తుండగా, సీఎస్‌సీ కేంద్రాలను ఇప్పటికే గత 15 సంవత్సరాలుగా గ్రామంలో కేంద్ర ప్రభుత్వ సర్వీసులను అందిస్తున్న సీఎస్‌సీల ద్వారానే ఏర్పాటు చేయాలని నల్గొండ జిల్లా విఎల్ ఈ ఖాజా సయ్యద్, హేమంత్, నాగేందర్, ముస్తఫా, షామిల్లు కోరారు. శుక్రవారం స్థానికంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా సీఎస్‌సీ లు ఈ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు కరోనాకాలంతోపాటు ఇప్పటివరకు ఆయుష్మాన్ భారత్, పిఎం కిసాన్, ఆరోగ్యశ్రీ, ఇతర బ్యాంకు సేవలు గడప గడపకు చెరవేస్తున్నమని తమకే స్టేట్ సర్వీసులు ప్రొవైడ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సీఎస్‌సీ కేంద్రాలు అద్దె కట్టలేని పరిస్థితిలో ఉన్నప్పటికీ సర్వీసులు అందిస్తున్నామని జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడాల్సి వస్తుందని అన్నారు. సిఎస్సి లను గుర్తించి రాష్ట్ర సర్వీసులు వీఎల్‌ఏలకు అందిస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామనానరు. రాష్ట్ర సర్వీసులను సాధించుకు నేందుకు త్వరలో కమిటీ ఏర్పాటు చేసి పోరాటం చేస్తామని తెలిపారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది


నవతెలంగాణ-హాలియా



సమాజంలో అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి మిక్కిలి పవిత్రమైనదని చింతగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బిరెడ్డి వేమారెడ్డి అన్నారు. ఇటీవల పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ సాగర్ల సత్తయ్య, పదోన్నతిపై వెళ్లిన హిందీ ఉపాధ్యాయులు ఈగల లింగయ్య సన్మానోత్సవ సభ శుక్రవారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆరు సంవత్సరాలుగా అంకితభావం వృత్తి నిబద్ధతతో పనిచేసినఉపాధ్యాయులను అభినందించారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గడ్డం శ్యాంప్రసాద్, మహమ్మద్ పాషా, పురం వెంకటయ్య, పేర్ల వెంకటేశ్వర్లు, దూసరి మధు, ఉమాదేవి, మోహినుద్దీన్, సుజాత శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ట్రిబుల్ ఐటీకి ఇద్దరు విద్యార్థినులు ఎంపిక

నవతెలంగాణ-చిట్యాలటౌన్





మండలంలోని నేరడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పొట్టబత్తిని ఫణి శ్రీ, కొన్నే హన్సిక ఇద్దరు విద్యార్థినిలు గురువారం ప్రకటించిన ట్రిబుల్ ఐటీ బాసరకు ఎంపిక అయ్యారు. శుక్రవారం వీరిద్దరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రామ్మోహన్ ,ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు అభినందించారు.

డీవైఎఫ్ఐ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నల్గొండ కలెక్టరేట్

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని దశలవారీగా పోరాటం చేస్తున్న డీవైఎఫ్ఐ నాయకులను గురువారం నుండి ముందస్తు అక్రమ అరెస్టులు చేయడాని అందరూ ఖండించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం నల్లగొండ టూ టౌన్ పోలీసులు మల్లం మహేష్‌ను అరెస్ట్ చేసి అనంతరం విడుదల చేశారు. ఈ సందర్భంగా మల్లం మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అరెస్టులతో ప్రజా పోరాటాలను ఆపలేరు అన్నారు. వెంటనే ఖాళీగా ఉన్న ఉద్యోగాలు అన్నిటిని భర్తీ చేయాలని, ఉద్యోగాలను కల్పిస్తానని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వెంటనే ఆ దిశగా అడుగులు వేయాలని డిమాండ్ చేశారు.

చిట్యాలటౌన్ : నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని దశలవారీగా పోరాటం చేస్తున్న డీవైఎఫ్ఐ నాయకులను గురువారం ముందస్తు అక్రమ అరెస్టులు చేయడాన్ని ప్రజాస్వామ్యవాదులు అందరూ ఖండించాలనిడీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ అన్నారు. ప్రభుత్వం అరెస్టులతో ప్రజా పోరాటాలను ఆపలేరని ,వెంటనే ఖాళీగా ఉన్న ఉద్యోగాలు అన్నిటిని భర్తీ చేయాలన్నారు. ఉద్యోగాలను కల్పిస్తానని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు. ముందస్తు అరెస్ట్ అయిన వారిలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి జిట్ట రమేష్, గోలి సాయికిరణ్, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ఆరూరి ప్రణీత్ ఉన్నారు.

భూగర్భ జలాల పెంపు అమృత్ సరోవర్ లక్ష్యం

- జాయింట్ సెక్రెటరీ, అడిషనల్ ఫైనాన్స్ అడ్వైజరీ వేదవీర్ ఆర్య

నవతెలంగాణ -నకిరేకల్



గ్రామాలలో నీటి వ్యవస్థను పటిష్టపరిచి భూగర్భ జలాలను పెంపొందించడమే అమృత్ సరోవర్ లక్ష్యమని జాయింట్ సెక్రెటరీ అడిషనల్ ఫైనాన్స్ అడ్వైజరీ వేద్వీర్ ఆర్య పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చందుపట్ల గ్రామంలో సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో కొత్తగా తీసిన బావి, పూడిక తీసిన బావి, పాఠశాలలో కమ్యూనిటీ సోప్ పిట్, చేపల చెరువు, రైతు వేదిక, పండ్ల తోటలు పరిశీలించారు. అనంతరం రాణి రుద్రమదేవి శిలాశాసనం వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 75 చెరువులను ఎంపిక చేసుకున్నామని ఇప్పటివరకు సుమారు 60 చెరువులు పూర్తయినట్లు తెలిపారు. మరో 15 చెరువుల పనులు పూర్తికావాల్సి ఉందన్నారు. రైతులకు కావలసిన నీటి సదుపాయం కోసం ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. ఇప్పుడున్న పరిస్థితులలో గ్రామాలలో పాత బావులు సైతం కనబడకుండా పోతున్నాయని వాటిని పునర్జీవింప చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం జల శక్తి అభియాన్ ద్వారా నీటిని ఎలా పొదుపుగా వాడుకోవాలని దానిపై రైతులకు వివరిస్తున్నామని చెప్పారు. పాతబావులలో పూడిక తొలగిస్తే వర్షాకాలంలో వాటిలో భూగర్భ జలాలు పెరుగుతున్న పరిస్థితి ఉందన్నారు. ప్రస్తుతం పాత సోర్సును విస్మరించకుండా వాటిని పొదుపుగా వాడుకుంటూ కొత్తసోర్సును వెతకడం మంచిదన్నారు. మిషన్ భగీరథ ద్వారా నాలుగైదు సంవత్సరాలలో ప్రతి ఇంటికి మంచినీరు అందించేందుకు కృషి జరుగుతుందని చెప్పారు. ఆయన వెంట శాస్త్రవేత్త దివాకర్ మొహంతి, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ పూర్ణచందర్, డిఆర్డిఓ పిడి టి నాగిరెడ్డి, అడిషనల్ పిడి నవీన్ కుమార్, ఏపీడి నరసింహారావు, ఏపీవో రమణయ్య, ఉపాధి సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఆసుపత్రి కార్మికులకు కనీస వేతనమివ్వాలని సమ్మె నోటీసు

నవతెలంగాణ-దేవరకొండ

ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం రూ. 15600 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం సూపరింటెండెంట్ డాక్టర్ రాములు నాయక్ సమ్మె నోటీసు ఇచ్చారు. ఈనెల 15వ తేదీ నుంచి కనీస వేతనం అమలు చేయకుంటే సమ్మెలోకి వెళ్తామని జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి తెలిపారు. సమ్మె నోటీస్ ఇచ్చిన వారిలో డివిజన్ కోశాధికారి జూలూరి వెంకట రాములు, కార్మిక నాయకులు అంకురి రామేశ్వరమ్మ, వనజ, రాణి, భద్రమ్మ, తారమ్మ, రాణి అలివేలు, జానకి లింగమ్మ, శాంతి, పద్మ ,ప్రణయ్ ,శారద, వెంకటయ్య, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శనివారం | జులై 06, 2024 | www.navatelangana.com

డ్రెయినేజీ నిర్మాణం చేపట్టాలి



నవతెలంగాణ-చిలుకూరు

మసీదు పక్కనుండి ప్రవహించే మురుగు కాలువకు డ్రెయినేజీ నిర్మాణం చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కే సొందు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల ఎంపీడీవో గిరి బాబుకు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ముస్లింల ఆధ్వర్యంలో అందించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లింల ఆరాధ దైవం ఈద్గా వద్ద నూతన ప్రహరీ గోడ నిర్మించడం జరిగినది. ఆ గోడ పక్క నుండి మురుగు కాలువ ప్రవహించడంతో గోడ పునాది కొట్టుకుపోవడంతో గోడ కూలే ప్రమాదం ఉన్నందున నూతన డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి షరీఫుద్దీన్ ఎస్కే మస్తాన్ రంజాన్ పలువురు ముస్లిమ్స్ సోదరులు పాల్గొన్నారు.

తప్పిన పెను ప్రమాదం

- చాకచక్యంగా మంటలార్పిన సందీప్



నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని అంజలి టీ స్టాల్‌లో తప్పిన పెను ప్రమాదం. శుక్రవారం పట్టణంలోని ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న అంజలి టీ స్టాల్‌లో వంట చేసే సమయంలో ఒక్కసారిగా గ్యాస్ పొయ్యి వద్ద మంటలు చెలరేగడంతో టీ స్టాల్ లోని పనివారంతా భయభ్రాంతులకు గురికావడంతో సమీపంలో ఉన్న రూరల్ పోలీస్ స్టేషన్ పోలీసులు అలర్ట్ అయ్యారు. ఇంతలో మండల పరిధిలోని దొరకుంట గ్రామానికి చెందిన సందీప్ ప్రాణాలకు తెగించి చాకచక్యంగా మంటలను ఆర్పడంతో ఒక్కసారిగా అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

కేంద్ర బీజేపీ ప్రభుత్వం బొగ్గు గనుల వేలం ఆపాలి

- సింగరేణికి నేరుగా కేటాయించాలి
- నీట్ పరీక్షలు వెంటనే రద్దు చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

బొగ్గు గనుల వేలం పాట ఆపాలని, నీట్ పరీక్షలు వెంటనే రద్దు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీల పిలుపులో భాగంగా శుక్రవారం ఆయా పార్టీల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో బొగ్గు గనుల వేలంపాటను రద్దు చేయాలని, నీట్ పరీక్షను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకును కేంద్ర బీజేపీ ప్రభుత్వం వేలం వేస్తున్నదని అన్నారు. సింగరేణి కంపెనీ కూడా ప్రయివేటు సంస్థలతో పాటు వేలంపాటలో పోటీ పడాలని నిర్వహించిందన్నారు. తెలంగాణలో సింగరేణి కాలరీస్ బొగ్గు గనుల తవ్వకం కోసమే స్థాపించిన ప్రభుత్వ రంగ సంస్థఅన్నారు. సహజంగానే శ్రావణపల్లిలో సింగరేణి సంస్థ బొగ్గు తవ్వాలికానీ వేలంపాట ద్వారా ప్రయివేటు సంస్థలకు అవకాశం ఇస్తున్నదని విమర్శించారు.ఇప్పటికే నాలుగు బ్లాకులు గత బీఆర్ఎస్ పాలనలోనే మోడీ ప్రభుత్వం ప్రయివేటు సంస్థలకు అప్పగించిందని ఆరోపించారు.మన రాష్ట్రం నుంచే బొగ్గు గనుల శాఖామంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాదు కేంద్రంగానే వేలంపాట ప్రక్రియను ప్రారంభించటం అన్యాయమన్నారు. పైగా సింగరేణిని ప్రయివేటీకరించబోమని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. పదేండ్లలో మోడీ ప్రభుత్వం సుమారు 200 బొగ్గు బావులను ప్రయివేటు సంస్థలకు కారు చౌకగా కట్టబెట్టిందన్నారు. దీని ఫలితమే ఇప్పుడు జరుగుతున్న వేలంఅన్నారు. దేశవ్యాపితంగా 10వ విడతలో 61 బొగ్గు బావులను వేలం వేస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో బీజేపీ నుంచి 8 మంది శాసనసభ్యులు, కాంగ్రెస్ నుండి 8మంది పార్లమెంట్ సభ్యులు ఉండి కూడా తెలంగాణకు ఇంత అన్యాయం జరుగుతుంటే నోరు మెదపకపోవడం సిగ్గుచేటు అన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వల్ల 23 లక్షల కుటుంబాలు వీధిన పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేపర్ లీకేజ్ కి కారణమైన వారిని వెంటనే అరెస్టు చేసి తిరిగి పరీక్ష నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ మహా ధర్నాలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపిజిల్లా కమిటీ సభ్యులు జిల్లా పెల్లి నరసింహారావు, వేల్పుల వెంకన్న, దండా వెంకటరెడ్డి, మేకనబోయిన శేఖర్, వీరబోయిన రవి, మిట్టగనుపుల ముత్యాలు, పులుసు సత్యం, దేవరం వెంకటరెడ్డి , బెల్లంకొండ సత్యనారాయణ, కొప్పుల రజిత, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బొడ్డు శంకర్, పోలే బోయిన కిరణ్, కొనుకుంట్ల సైదులు,నల్లగొండ నాగయ్య,పుల్లూరి సింహాద్రి, పిడమర్తి భరత్, సామ నర్సిరెడ్డి, మందడి శ్రీధర్, మైబెల్లి, సైదులు, వినోద్ రెడ్డి, రవి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కొత్తపల్లి రేణుక, చంద్రకళ,ప్రజా సంఘాల నాయకులు ములకలపల్లి రాములు, రణపంగా కృష్ణ, షేక్ సైదా, నాగటి చిన్న రాములు, వల్లపు దాసు సాయికుమార్, షేక్ జహంగీర్, అరవపల్లి లింగయ్య, దేవరకొండ యాదగిరి, కోడి ఎల్లయ్య, మామిడి పుల్లయ్య, ఆరే రామకృష్ణారెడ్డి, వీరబోయిన వెంకన్న, లక్ష్మీనారాయణ, కాసాని కిషోర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బొగ్గు బావులను వేలం వేయవద్దని కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

కేంద్ర బిజెపి ప్రభుత్వం తలపెట్టిన బొగ్గు బ్లాక్‌ల వేలం రద్దు చేయాలని, రాష్ట్రంలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకు సింగరేణి కేటాయించాలని సిఐటియు సూర్యాపేట జిల్లా నెమ్మాది వెంకటేశ్వర్లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కేంద్ర,రాష్ట్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన తెలియజేసి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలోనే ప్రభుత్వ రంగ సంస్థగా ఉందని, నాటి నుండి నేటి వరకు కొనసాగుతున్న ప్రభుత్వరంగంలో కొనసాగుతున్న సంస్థ. కార్మికుల, ఉద్యోగుల కష్టార్జితంతో లాభాల్లో కొనసాగుతుంది. కేంద్ర,రాష్ట్రాలకు పన్నుల రూపంలో సుమారు8వేల కోట్లు చెల్లిస్తున్నది. ఈ పది సంవత్సరాల కాలంలో 49వేల కోట్లకు పైగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సింగరేణి సంస్థ చెల్లించింది. లాభాల్లో నడుస్తున్న సింగరేణి సంస్థను కార్పరెట్ శక్తులకు అప్పగించాలని చూస్తున్నది. సింగరేణి సంస్థలో40వేల మంది రెగ్యులర్ ఉద్యోగులు, 26వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులు ఉపాధి పొందుతున్నారు. కోల్బెల్ట్ ఏరియాలో లక్షలాదిమంది ప్రజలు పరోక్షంగాఉపాధి పొందుతున్నారు. బీజేపీ ఎన్నికలకు ముందు సింగరేణి సంస్థను కాపాడు తామని చెప్పి నేడు బొగ్గు బావులనను వేలం వేయటం ఏమిటి అని ప్రశ్నించారు. సింగరేణి సంస్థను కాపాడుకోవడం కోసం ప్రజలందరూ ఐక్యంగాఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు యం రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు. వి.సైదయ్య, ట్రాన్స్ పోర్ట్ నాయకులు ఘంటా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అంజయ్య మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని సుందరయ్యనగర్‌కి చెందిన సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు ఊట్కూరి అంజయ్య మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. అంజయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో శుక్రవారం స్థానిక నివాసానికి చేరుకొని పార్థివ దేహం పై ఎర్రజెండా కప్పి పూలమాలవేసి జోహార్లు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. సుందరయ్యనగర్ ఇళ్ల స్థలాల పోరాట ప్రారంభం నుండి ఎర్రజెండా పట్టుకుని ఇళ్ల స్థలాల సాధన కోసం పోరాటం చేయడంలో అంజయ్య పాత్ర మరువలేనిదన్నారు. సుందరయ్యనగర్‌లో ఇళ్ల స్థలాలు సాధించిన తర్వాత మౌలిక వసతులు కల్పించాలని అనేక పోరాటాలు చేయడంలో అంజయ్య ముందున్నాడని పేర్కొన్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా నీతి నిజాయితీగా పని చేసి పార్టీ నాయకుడిగా సేవలు అందించాడని కొనియాడారు. పార్టీ ఇచ్చిన పిలుపును అమలు చేయడంలో,కార్యక్రమాలకు సభలకు ప్రజలను సమీకరించడంలో సుందరయ్య నగర్ లో అంజయ్య కీలకపాత్ర పోషించారని పేర్కొన్నారు. పేద కుటుంబంలో పుట్టిన నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు ఎర్రజెండా నీడలో పనిచేసిన అంజయ్య ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోట గోపి జిల్లా కమిటీ సభ్యులు మేకన బోయిన శేఖర్, వేల్పుల వెంకన్న, పులుసు సత్యం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు సీపీఐ(ఎం) టూ టౌన్ కార్యదర్శి బత్తుల వెంకన్న, సుందరయ్యనగర్ శాఖ కార్యదర్శి మొక్కెర్ల వెంకన్న, శాఖ సభ్యులు పార్వతమ్మ, ధనమ్మ, సైదులు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

తక్కువ ధరలతో ఇంటీరియర్ విబిస్ ఐటమ్స్



- సమాచార పౌర సంబంధాల శాఖ సూపరింటెండెంట్ యం.డి ఖాజా మొయినొద్దిన్

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రస్తుత సమయములో ప్రతి ఇంటి యజమాని ఎంతో కష్టపడి నిర్మించుకున్న గృహాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు తక్కువ ధరలతో ఇంటీరియర్ విబిస్ ఐటమ్స్ అందించడం అభినందనీయమని సమాచార పౌర సంబంధాల శాఖ హైదరాబాద్ సూపరింటెండెంట్ యం.డి ఖాజా మొయినొద్దిన్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో యం.డబ్ల్యూ.సి ఇంటీరియర్ వైబ్స్ షోరూంను ఆయన ప్రారంభించి మాట్లాడారు. దీనికి అనుగుణంగానే అన్ని రకాల ఇంటిరియల్ వస్తువులను తక్కువ ధరలతో ఇంటీరియర్ విబిస్ ఐటమ్స్ ను తమ శాఖ ద్వారా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వినియోగదారులకు అందించడానికి ముందుకు రావడం చాలా సంతోషమని ఆయన అన్నారు.ఈ శాఖ క్రియేటివ్ డిజైన్లు, ఎక్స్ లెన్స్ గ్యారంటేడ్, బెస్ట్ క్వాలిటీ చేసేందుకు వీరి వద్ద శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన సిబ్బంది ఉన్నట్లు ఆయన తెలిపారు.సంస్థ మేనేజింగ్ డైరక్టర్లు యం.డి ఖాజా ఫయాజుద్దీన్, యం.డి ఖాజా ఫసియుద్దీన్ లు మాట్లాడుతూ కొత్త, పాత గృహాలను సర్వాంగ సుందరంగా తీర్చి దిదెందుకు మంచి నాణ్యమైన ఇంటీరియర్ విబిస్ ఐటమ్స్ ను తక్కువ ధరలతో అందించనున్నట్లు వారు తెలిపారు. ఇంకా తమ శాఖ 2డి,3డి ప్లానింగ్,ఇంటీరియర్ డిజైన్,రేవోలేషన్,కన్స్ట్రాక్షన్, ఎస్టిమేషన్ మొదలగు సేవలను కూడ వినియోగదారులకు అందిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

అటవీ భూములకు పట్టాలివ్వాలి

నవతెలంగాణ-మఠంపల్లి

గిరిజనలు సాగు చేసుకుంటున్న అటవీ పట్టాలివ్వాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు భూక్యపాండు నాయక్, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు బాలునాయక్‌లు కోరారు. శుక్రవారం డిప్యూటీ తాసిల్దార్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో సుల్తాన్పురం, రామచంద్రపురం, భీమ్లా తండా, భోజ్యతండా, గుర్రంపూడ్ తండా, కృష్ణ తండా, లాలితండా, చెన్నైపాలెంలలో 40 సంవత్సరాలు నుండి గిరిజనులు పోడు భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నరాన్నారు. గిరిజన రైతులకు 2006 చట్టం ప్రకారం హక్కు పత్రాలు ఇస్తామని గత ప్రభుత్వం మోసం చేసినదని, అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కార్ గిరిజనులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలనిపోడు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు సయాద్ రన్ మియా, పొడిచెట్టి రాము, దాట్ల వీర బ్రహ్మాచారి, కేశ నాయక్, శీను, లింగ నాయక్, నాగేశ్వరావు, బాలు నాయక్, మక్కానాయక్, బద్రు, శివ శంకర్, రాము, తులసి, చీనా, రవి తదితరులు పాల్గొన్నారు.

ఫిట్నెస్ లేని బస్సులతో... విద్యార్థుల అవస్థలు

- జిల్లాలో 550 ప్రయివేటు స్కూల్ బస్సులు
- ఫిట్నెస్ లేని బస్సులు 118
- లాభార్జనే ధ్యేయంగా ప్రయివేటు స్కూల్ యాజమాన్యాలు
- బస్సులో కెపాసిటీకి మించి విద్యార్థులు
- పసి ప్రాణాలతో చెలగాటమాడుతున్న యాజమాన్యాలు
- చోద్యం చూస్తున్న అధికారులు
- ఫిట్ నెస్ లేకపోతే బస్సులను సీజ్ చేస్తాం : జిల్లా రోడ్డు రవాణా సంస్థ అధికారి సురేష్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లాలో మెజార్టీ ప్రయివేట్ స్కూళ్లలో ఫిట్నెస్ లేని బస్సులతో విద్యార్థులు అవస్థలు పడుతున్న పరిస్థితి నెలకొంది. వేలకు వేలు ఫీజులను ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్న ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు స్కూల్ బస్సుల విషయంలో మాత్రం నాణ్యత పాటించడం లేదు.ఒక్కొక్క బస్సు కు నిబంధనల ప్రకారం విద్యార్థులను ఎక్కించుకోవాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా పరిశీలిస్తే 40 మంది కెపాసిటీ గల బస్సులో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకొని ప్రమాదకరంగా పాఠశాలకు తీసుకెళు తున్నారు. పిల్లల ప్రాణాలతో యాజమాన్యాలు ఆటలాడుతూ నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు కలిపి దాదాపు 550 వరకు స్కూల్ బస్సులు ఉన్నాయి. ప్రతి రోజూ గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో గల విద్యార్థులను ఇండ్ల వద్ద బస్సులో ఎక్కించుకొని విద్యాసంస్థలకు చేరవేస్తుంటాయి. వీటిలో దాదాపుగా 118 బస్సులకు ఫిట్నెస్ లేని పరిస్థితి నెలకొంది. పాతబస్సులనే తిప్పుతున్నట్టు ఆరోపణలు నెలకొన్నాయి.

సరైన శిక్షణ లేని డ్రైవర్లు

ఈ బస్సులను నడిపే డ్రైవర్లలో ఎక్కువ శాతం సరైన శిక్షణ లేని, నియమ నిబంధనలు తెలియని వారే ఉన్నట్లు విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రధానంగా డ్రైవర్ కనీసం ఐదు సంవత్సరాల ఎక్స్పిరియన్స్ కలిగి ఉండాలి. అదేవిధంగా ప్రతి బస్సులో డ్రైవర్ తో పాటు తప్పనిసరిగా క్లినర్ కూడా ఉండాలని ఆర్టీవో అధికారులు చెబుతున్నారు. కానీ ఇలాంటి నిబంధనలు ఏవి కూడా జిల్లాలో అమలుకు నోచుకోవడం లేదనే విమర్శలు నెలకొన్నాయి. ఈ క్రమంలో ఎక్స్పిరియన్స్ లేని డ్రైవర్ లతో పాటు ఫిటెనెస్ లేని పాత బస్సులను నడుపుతున్న పాఠశాలల యాజమాన్యాలపై రవాణాశాఖ అధికారులు నేటికి చర్యలు తీసుకోక పోవడం గమనార్హం. అదేవిధంగా ప్రతి సంవత్సరం ఫిట్నెస్ పరీక్షలు జరిపి సర్టిఫికేట్ ఇవ్వవలసి ఉంటుంది.కాగా జిల్లాలో 550 బస్సులు ఉండగా అందులో 432 బస్సులు ఫిట్ నెస్ కు రెన్యూవల్ అయ్యాయి.ఇంకా 118 రెన్యూవల్ కాలేదు.వీటికి అధికారులు నోటీసులు ఇవ్వడం జరిగింది. గతంలో కూడా అనుభవం లేని డ్రైవర్లు బస్సులు నడిపి పలు రోడ్డు ప్రమాదాలకు కారకుల య్యారు. కెపాసిటీకి మించి విద్యార్థులను తీసుకెళ్తుండగా ఓ ప్రయివేటు స్కూల్ బస్సులో 120 మందికి పైగా విద్యార్థులను కుక్కి తీసుకెళ్తుండగా ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం అడ్డగించింది. బస్సులో కెపాసిటికి మించి విద్యార్థులు ఉండడంతో ఆనాడు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ వెంటనే ఆర్టీవో అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. బస్సును తనిఖీచేసిన అధికారులు సర్టిఫికేట్లు కూడా లేకపోవడం, ఎక్కువ మొత్తంలో విద్యార్థులు ఉండడంతో బస్సును సీజ్ చేసిన విషయం తెల్సిందే. ఆరోజు ఈ ఘటన మరువకముందే మరో ప్రయివేటు హైస్కూల్కు చెందిన బస్సు కదలకుండా మొరాయిస్తుంటే అందులో గల విద్యార్థులతో బస్సును నెట్టుతున్న ఘటన పట్టణంలోని కృష్ణా టాకీస్ సమీపంలో చోటుచేసుకుంది. తమ పిల్లలు పాఠశాలలో చదువుకుంటూ ఉంటారని తల్లిదండ్రులు ఇండ్లల్లో భావిస్తుండగా ఇక్కడ మాత్రం అందుకు విరుద్ధంగా ఫిట్నెస్ లేని బస్సులను పిల్లలతోనే నెట్టిస్తూ యాజమాన్యాలు పసిపిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి ఫిట్నెస్ లేని బస్సులపై, పాఠశాలలపై కొరడా ఝులిపించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

తప్పనిసరిగా ఫిట్ నెస్ ఉండాలి
అనుమతి లేకపోతే సీజ్ చేస్తాం

పాఠశాలల వద్ద అవగాహన కార్యక్రమాలు....జిల్లా రోడ్డు రవాణా సంస్థ అధికారి సురేష్ రెడ్డి



జిల్లాలో 550 బస్సులు ఉన్నాయి. అందులో 432 ఫిట్ నెస్ రెన్యూవల్ అయ్యాయి. ఇంకా118 రెన్యూవల్ కాలేదు. వీటికి నోటీసులు ఇవ్వడం జరిగింది.ఫోన్ ద్వారా కూడా సమాచారం అందించాం. ఇందులో కొన్ని స్క్రాప్ అయ్యాయని అందుకు సంబంధించిన అఫిడవిట్ ఇస్తామని స్కూల్ యాజమాన్యం చెబుతోంది. అదేవిధంగా కొన్ని వాహనాలకు ఫైనాన్స్ చెల్లించక పోవడం వల్ల సీజ్ అయ్యాయని యాజమాన్యం వారు చెబుతున్నారు. వీటిపై ప్రతి వాహనాన్ని పరిశీలించి సమాచారం సేకరిస్తున్నాం.ప్రతి స్కూల్ కు వెళ్లి ఫిట్ నెస్ పై హెచ్చరిస్తున్నాం.ఇటీవలే ఫిట్ నెస్ లేని 20 బస్సులను సీజ్ చేయడం జరిగింది. ఫిట్ నెస్ సరిగ్గా లేని 5,6 వాహనాలను రిజెక్ట్ చేశాం.అవి రోడ్డు పై తిరిగితే సీజ్ చేస్తాం. ఓవర్ లోడింగ్ తగ్గించుకోవాలి. కెపాసిటీ కి మించి పిల్లలను ఎక్కించుకుంటే వాహనాన్ని సీజ్ చేస్తాం. తప్పనిసరిగా బస్సులో క్లినర్ ఉండాలి. డ్రైవర్‌కు 5 సంవత్సరాల ఎక్స్పిరియన్స్ ఉండాలి. ప్రమాదాలు,ఫిట్ నెస్,డ్రైవర్ ల ఎక్స్పిరియన్స్ తదితర వాటిపై సోమవారం నుంచి పాఠశాలల వద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నాం. ఒకవేళ బస్సులో ఓవర్ లోడింగ్ ఉంటే తల్లిదండ్రులు తమ దృష్టికి తీసుకు వస్తే ఆ పాఠశాలలపై చర్యలు తీసుకుంటాం. నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటాం.

ఎమ్మెల్యే మందుల సామేల్‌కి మంత్రి పదవి ఇవ్వాలి

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

ఎస్సీ సామజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే మందుల సామెల్‌కు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ మద్దిరాల మండల అధ్యక్షులు ముక్కాల అవిల్లమల్లు యాదవ్ అన్నారు. శుక్రవారం మద్దిరాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే మందుల సామెల్ మంత్రి కావాలని అన్నారు. అత్యధిక మెజార్టీతో గెలిపొందిన బడుగు బలహీన వర్గానికి చెందిన సామెల్‌కే మంత్రి పదవి కేటాయించాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బానోత్ మంజుల మాన్సింగ్, మండల సేవాదళ్ అధ్యక్షులురమేష్ యాదవ్, బిక్షపతి, శ్రీను, మలయ్య, లింగయ్య పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో కులగణన జరిపించాలి

నవతెలంగాణ-నల్లగొండడెస్క్


రాష్ట్రంలో కులగణన జరిపిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం కోరారు. తిరుమలగిరి మండలకేంద్రంలో శుక్రవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. కుల గణన ను ఓటర్ లిస్ట్ ప్రకారంగా చేయాలి అని అనుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని క్షేత్ర స్థాయిలో చేస్తేనే పూర్తి గా కులాల వారిగా లెక్కలు తెలిసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 150 కోట్ల బడ్జెట్ కేటాయింపులు కూడా జరిగినవని కావున ఆ దిశగా కార్యాచరణను రూపొందించి బీసీలకు న్యాయం జరిగే విధంగా చేయాలని కోరారు.

సీపీఐ సీనియర్ నాయకుడు రాజీనామా

నవతెలంగాణ-హుజూర్‌నగర్

సీపీఐ పట్టణ మరియు జిల్లా నాయకులు అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా సీపీఐ పార్టీకి సీనియర్ నాయకుడు పాలకురిబాబు రాజీనామా చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు కొందరు పార్టీ నాయకులుఒక వర్గానికి లొంగి ఆర్థిక లావాదేవీలకు పాల్పడుతూ కార్యకర్తలను పట్టించుకోకపోవడం వల్లనే తాను రాజీనామా చేస్తున్నాడు తెలిపారు తనతో పాటు 25 కుటుంబాలు రాజీనామా చేస్తున్నారని ఆయన తెలియజేశారు వారి పేర్లను వివరించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి



నవతెలంగాణ-కోదాడరూరల్

లారీని వెనక నుండి ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఎర్రవరం సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. రూరల్ ఎస్సై అనిల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మేళ్లచెర్వుకు చెందిన కందుల వెంకటరెడ్డి, ఉమాలకు దంపతులకు చెందిన కందుల హరికిషోర్‌రెడ్డి (18) నవీన ఇద్దరు పిల్లలు.మేళ్లచెర్వు నుండి కోదాడలో కంప్యూటర్ నేర్చుకునేందుకు ద్విచక్ర వాహనంపై తన సోదరితో కలిసి వస్తున్న క్రమంలో యర్రవరం స్టేజి సమీపంలో ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో హరికిశోర్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. సోదరి నవీనకు చేయి విరిగి ప్రమాదంలో గాయపడింది.మృతదేహాన్ని పంచనామా నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.గాయపడిన మృతుడి సోదరిని ఆస్పత్రికి చికిత్స కోసం తరలించారు. మృతుడి తండ్రి వెంకటరెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాసేవలో కొనసాగడం ఆనందంగా ఉంది

- తాజా మాజీ ఎంపీపీ ధరావత్ కుమారిబాబు నాయక్

నవతెలంగాణ-చివ్వెంల

ప్రజాసేవలో 5 సంవత్సరాలు కొనసాగడం ఎంతో ఆనందంగా ఉందని తాజా మాజీ ఎంపీపీ ధరావత్ కుమారి బాబునాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ఏర్పాటుచేసిన 2019-24వరకు ప్రజాసేవ అందించిన తాజా మాజీ ప్రజాప్రతినిధులకు ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. రాజకీయాల్లో ఉండడం ఒక భాగమైతే ప్రత్యక్ష ఎన్నికల్లో గెలిచి ప్రజాసేవలో ముందుకు సాగేందుకు గెలిపించిన గ్రామ ప్రజలు ఎంపీపీగా అవకాశం కల్పించిన ఎంపీటీసీలకు ఎంతో రుణపడి ఉంటానని ఆమె అన్నారు. ప్రజా సమస్యలను తీర్చేందుకు మండల, గ్రామ స్థాయి అధికారులు మాకు ఎంతో సహకరించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయాల కతీతంగా గ్రామాల అభివృద్ధికి తాము కృషి చేశామని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి జగదీశ్వర్ రెడ్డి ఎంపీడీవో సంతోష్ కుమార్‌తో పాటు కార్యాలయ సిబ్బంది వివిధ శాఖల అధికారులు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శి ఆయా గ్రామ తాజా మాజీ ఎంపీటీసీలను, పలువురు సర్పంచులు అభినందించారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఇటీవల తల్లిదండ్రులు కోల్పోయిన అనాథ బాలిక ఉదారి జోష్ణకు నాలుగో వార్డ్ కౌన్సిలర్ నాగేశ్వరరావు ఆర్థిక సహాయం మరియు అరకట్ట బియ్యం శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి బాలికకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ ఉదరి యాదగిరి సంధ్యారాణి చిరుమామిళ్ల పుల్లయ్య పజూరి సాయిలు అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో గో గ్రీన్ కార్యక్రమం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఇన్నర్ వీల్ క్లబ్ భువనగిరి ఆధ్వర్యంలో గో గ్రీన్ కార్యక్రమాన్ని భువనగిరి మండలంలోని బస్వాపురం గ్రామంలో శుక్రవారం మొక్కలు నాటారు.ఈ సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ కొక్కలకొండ అరుణ మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని గోగ్రీన్ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు.పర్యావరణాన్ని కాపాడేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ క్లబ్ సెక్రెటరీ డాక్టర్ చావా అసలేష, ఫాస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ జయశ్రీ,సీడబ్ల్యూసీ చైర్మెన్ ఇన్నర్‌వీల్ ఫాస్ట్ ప్రెసిడెంట్ బండారు జయశ్రీ, లావణ్య, కల్పన, ట్రెజరర్ వెంకమ్మ, సభ్యులు స్వాతి, భాగ్య పాల్గొన్నారు.



నవతెలంగాణ 3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శనివారం | జులై 06, 2024 | www.navatelangana.com

బీర్ల ఐలయ్యకు మంత్రి ఇవ్వాలని ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలకేంద్రంలో శుక్రవారం మసీదు దగ్గర ముస్లిం యువకులు, పెద్దలు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి రావాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎంఎ ఇజాజ్ శుక్రవారం ముస్లింలతో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని మాట్లాడుతూ బీసీలు మైనార్టీలు మాలో ఒకరైన బీసీ బిడ్డబీర్ల ఐలయ్యకు మంత్రి పదవి రావడంతో మా నియోజకవర్గం అభివృద్ధికి నోచుకుంటుందన్నారు.అన్ని కులాల వారు బీర్ల ఐలయ్యతో ఉన్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎండీ జైనుద్దీన్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండి.గౌస్ రఫీ, అబ్బాస్, యాకూబ్, ఎండి.బాబా, ఎండి.గౌస్, మతపెద్దలు పాల్గొన్నారు.



విద్యార్థినుల పట్ల అశ్రద్ధ వహిస్తే సహించం

- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- కలెక్టర్ హనుమంత్ కే.జెండగే

నవతెలంగాణ-రామన్నపేట

సాంఘిక సంక్షేమ సంఘం గృహాలు, గురుకుల విద్యార్థుల పట్ల ఏ మాత్రం అశ్రద్ధ వహించిన సహించేది లేదని కలెక్టర్ హనుమంత్ కే.జెండగే హెచ్చరించారు.రామన్నపేట మండలంలోని జనంపల్లి రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.రాజాను, సిబ్బంది గురించి అడిగి అటెండెన్స్ రిజిష్టర్‌ను పరిశీలించారు.విద్యార్థినులను కలిసి సబ్జెక్టుల బోధన గురించి, హాస్టల్‌లో వారికి అందుతున్న భోజన, వసతిసౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు వేసుకున్నారా అని ఆరా తీశారు.అందరం వేసుకున్నామని విద్యార్థినులు సమాధానం ఇచ్చారు. హాస్టల్‌లో వంట గది, స్టోర్ రూమ్, డార్మెంటరీ, వాష్‌రూములను పరిశీలించి, తనిఖీ చేశారు. ఎలాంటి అలసత్వానికి తావివ్వకుండా హాస్టల్‌నిర్వహణ జాగ్రత్తగా నిర్వహించాలన్నారు.భోజనం సంబంధించి మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం ఉండాలని, పరిశుభ్రత, పారిశుద్యం పాటించా లన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాల న్నారు.విద్యార్థినులకు ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా వైద్యుల దృష్టికి తీసుకెళ్లాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు.ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థినులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు.ఆయన వెంట మండల పంచాయితీ అధికారి బి.అంజిరెడ్డి, పంచాయితీ సెక్రెటరీలు రమాదేవి, ఖదీర్ ఉన్నారు.



జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా శుక్రవారం కలెక్టర్ హనుమంత్ కే.జెండగే బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ప్రజా పరిషత్ పాలక వర్గం పదవీకాలం పూర్తి కావడంతో కలెక్టర్‌ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన దృష్ట్యా కలెక్టర్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్‌కు కేటాయించబడిన ముగ్గురు విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్లకు రికార్డ్ అసిస్టెంట్ పదోన్నతి ఉత్తర్వులపై కలెక్టర్ సంతకం చేశారు.జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఎస్.శోభారాణి, డిప్యూటీ సీఈవో విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా పరిషత్ సూపరింటెండెంట్లు రమేశ్‌రెడ్డి, సుధాకర్, ఇతర అధికారులు కలెక్టర్‌కు స్వాగతం పలికారు.



అక్రమ అరెస్టులను ఖండించండి

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు, అర్ధరాత్రి నుండి జిల్లావ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ నాయకుల అరెస్టులను ఖండించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ, లావుడియ రాజు శుక్రవారం కోరారు. నిరుద్యోగులకు న్యాయం చేయాలని గ్రూప్స్ పోస్టులను పెంచాలనిన్నారు. విద్యార్థి సంఘాలను చూసి ప్రభుత్వం భయపడుతుందని, విద్యార్థుల నాయకుల అరెస్టుల మీద ఉన్న శ్రద్ధ నిరుద్యోగుల సమస్యలపై చూపాలని జిల్లా వ్యాప్తంగా భువనగిరి, వలిగొండ, రామన్నపేట, బొమ్మలరామరం, బీబీనగర్, మండల నాయకులను అరెస్టులు చేయటాన్ని జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి, గ్రూప్ 1 పోస్టులకు మెయిన్స్ పరీక్ష రాయటం కోసం 1: 100గా అభ్యర్థులకు అవకాశం కల్పించాలని, గ్రూప్ 2,3 పోస్టులను పెంచి పరీక్షలకు సమయాన్ని పొడగించాలి, రాష్ట్రంలోని ఖాళీల పై శ్వేత పత్రాన్ని విడుదల చేయాలి. జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించాలి. వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి నిరుద్యోగుల సమస్యలపై స్పందించాలి. లేకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

మెగా జాబ్‌మేళా

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి శ్రీ సాయికృప డిగ్రీ, పీజీ కళాశాల సహకారంతో సమర్థనం ట్రస్ట్ హైదరాబాద్‌వారు జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకుల కోసం సమర్థనం ట్రస్ట్-హైదరాబాద్ వారు డేటా ఎంట్రీ, బీపీఓ, రిటైల్, హాస్పిటాలిటీ, ఆటోమోటివ్, వైద్య ఎలక్ట్రికల్, బ్యూటీ రంగాలలో ఉద్యోగ అవకాశాల కల్పనకై మెగా జాబ్‌మేళాతేదీ 6 వ జులై 2024న స్థానిక శ్రీ సాయికృప డిగ్రీ మరియు పీజీ కళాశాలలో కృషి ఐటీఐ క్యాంపస్ ఉంటుందని ఆ కాలేజీ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జాబ్‌మేళాకు వచ్చే అభ్యర్థులంతా తమ వెంట బయోడేటా ఫారం, ఎడ్యుకేషన్ సర్టిఫికెట్స్ జిరాక్స్‌తో హాజరుకావాలని కోరారు.ఈ అవకాశాన్ని జిల్లాలోని నిరుద్యగ యువతీ యువకులు అందరు వినియోగించుకోవాలని కోరారు.

యూపీ సీఎం రాజీనామా చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

121 మరణించి, ఎందరో గాయల పాలైన బోలే బాబా ఘటనకు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వ వైఫల్యమే ప్రధాన కారణమని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు మండల కేంద్రంలో శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఘటనకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహిస్తూ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నైతిక బాధ్యత వహిస్తూ పదవి నుండి తప్పుకోవాలని కోరారు. ఈ ఘటన మూఢనమ్మకాలకు పరాకాష్టగా అభివర్ణించారు.ఉత్తరప్రదేశ్ బోలే బాబా ఘటనలో మరణించిన వారికి రూ.40 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, గాయపడ్డ వారికి పది లక్షల రూపాయలు నష్ట పరిహారంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించాలని కోరారు.

వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి

వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిచాలని కోరుతూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు సురుపంగ ప్రకాష్ మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చేది రూ. 300, దీంతో వారు ఏవిధంగా బతుకుతారని ప్రశ్నించారు.పెన్షన్‌ను రూ.3వేలకు పెంచాలని కోరారు. అసెంబ్లీ ఎలక్షన్‌కు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తే పెన్షన్ పెంచుతామని హామీ వృద్ధులకు, వితంతువులకు రూ.4000,రూ. వికలాంగులకు రూ.6000 అని మేనిఫెస్టోలో పెట్టారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో జిల్లా కోశాధికారి బొల్లేపల్లి స్వామి, జిల్లా మహిళా కన్వీనర్ కొత్త లలిత, సాంస్కృతికవిభాగం నాయకులు అంజన్‌శ్రీ, రాధాకృష్ణ, లక్ష్మీ ఉన్నారు.



ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-రాజపేట

రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద శుక్రవారం అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని బెజగం అంజయ్య శకుంతల జ్ఞాపకార్థం వారి మూడవ కుమారుడు బెజగం కృష్ణమూర్తి కోడలు పద్మకుమారిలు నిర్వహించారు. అందుకోసం ప్రత్యేకమైన టెంట్లను ఏర్పాటు చేశారు. 800 మందికి పైగా అన్నదానంలో పాల్గొని అభినం దించారు. మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొదటగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ప్రతిష్ఠ మూర్తులకు ప్రత్యేక పూజలు చేయగా తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బెజుగం కృష్ణమూర్తి, పద్మకుమారి దంపతులు, రాజపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తాజా మాజీ ఉపసర్పంచి బెజగం రాజేశ్వర్, మార్త జగదీశ్వర్, బుడమ్మ సత్యనారాయణ, పూసునాల సాయి, యువజన సంఘం మండల శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్ కుమార్, ఉప్పల శ్రీనివాసులు, బెజుగం చంద్ర శేఖర్, గంగిశెట్టి రాజు, పుల్లూరు శ్రీను, నాళ్ల శేఖర్, బెజుగం చంద్రశేఖర్, ఇమ్మడినర్సింహులు బెజగం నాగభూషణం పాల్గొన్నారు.

రఘునాథపురం ఎంపీటీసీని సత్కరించిన ఆర్యవైశ్య సంఘం

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం రఘునాథపురం ఎంపీటీసీ బుడిగె రేణుక రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్యగౌడ్ దంపతులను శుక్రవారం రఘునాథపురం ఆర్యవైశ్య సంఘంపట్టణ ఘనంగా సత్కరించారు. పట్టణ అధ్య క్షులు ఉప్పల సిద్ధి లింగం ఆధ్వర్యంలో నగేష్, నర్సింలు, శ్రీధర్, శ్రీను, శ్రీధర్, రమేశ్,నర్సింహులు, వెంకట లింగం, రమేష్, ఈశ్వర్, ఆత్మలింగం తదితరులు పాల్గొన్నారు. రఘునాథపురం గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు.



దాతల సహకారం మరువలేనిది

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని మునిపంపుల అంగన్వాడీ, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునిపంపుల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి.స్వామి అన్నారు.శుక్రవారం పాఠశాల ఆవరణలో పాఠశాల అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తున్న దేవిరెడ్డి సావిత్రమ్మ, దేవిరెడ్డి వీరేందర్ రెడ్డిలను ఘనంగా సత్కరించారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ గోపగోని మహేశ్వరి మాట్లాడారు. పాఠశాలల అభివృద్ధికి వారు చేస్తున్న కృషి అమోఘమన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, ఏపీసీ, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, ప్రాథమికపాఠశాల ఉపాధ్యాయ బృందం, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో మెరుగైన వైద్యం అందించాలి

- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం మండలకేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో మెరుగైన సేవలు అందించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఐద్వా మండల నాయకత్వంతో కలిసి హాస్పటల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలకేంద్రంలోని ఆస్పత్రిని ఎయిమ్స్ వారు దత్తతకు తీసుకున్నారని, అయినా ఆస్పత్రిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ప్రభుత్వ లోపం కన్పిస్తుందన్నారు.ఆస్పత్రిలో మందుల కొరత ఉందని, సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న తరు ణంలో మందులను అందు బాటులో ఉంచాలని కోరారు.మండల కేంద్రంలో ఎయిమ్స్ వారు అదనంగా 50 పడకల ఆస్పత్రిని నిర్మాణం చేస్తామని చెప్పినప్పటికీ నిర్మించలేదన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు బోదాసు నర్సమ్మ, పండుగ భారతమ్మ, కేంసారం పోచమ్మ పాల్గొన్నారు.



10న ధర్నాను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎం

ఈనెల 10 కార్మికుల డిమాండ్స్ డే సందర్భంగా తహసీల్దార్ కార్యాలయాల ముందు జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కోరారు. శుక్రవారం మండలకేంద్రంలో సీఐటీయూ నాయకులతో కలిసి ఆయన జూలై 10 జరిగే ధర్నా కరపత్రం విడుదల చేసి మాట్లాడారు.దేశంలో నరేంద్రమోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేస్తానని చెప్పిందని,సహజ వనరులైన బొగ్గు బావులను ప్రయివేటీకరణకు పూనుకున్నదని విమర్శించారు.మోడీ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జాతీయ కమిటీ పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా జిల్లా, మండల, పారిశ్రామిక కేంద్రాలలో కార్మికుల నిరసనలు, ధర్నాలు చేసి డిమాండ్స్ డేని నిర్వహించనున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ రంగాల కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలివ్వడం లేదని, వెంటనే పెండింగ్ వేతనాలివ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని సింగరేణి బొగ్గుగనులను కార్పొరేట్లకు కట్టబెట్టడం కోసం వేలం వేస్తున్నారని, దీన్ని ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు.కార్మికులకు నష్టం చేసే లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికుల కనీసవేతనం రూ.26 వేలి వ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు కూరెళ్ల కిష్టయ్య, రాగటిశ్రీను, సుక్కరాంచంద్రు, కలమొల్ల లక్ష్మయ్య, నర్సింహ, బద్దులరామచంద్రు తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ కాలనీలో సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

భువనగిరి పట్టణంలోని హుస్నాబాద్ ఇందిరమ్మ కాలనీ సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. శుక్రవారం కాలనీలో ఉన్న నీటి సమస్యలను,డ్రయినేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో పురపాలక సంఘం కమిషనర్ రామానుజులారెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో వాటర్‌ట్యాంక్ కట్టి మూడేండ్ల వుతున్నా ప్రారంభించలేదన్నారు.పాలక ప్రభుత్వాలు ఆ కాలనీవాసుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.వారం రోజుల నుంచి నీటి సమస్య తీవ్రత ఎక్కువ కావడంతో టాంకర్లద్వారా నీటిని కొనుగోలు చేస్తున్నారని తెలిపారు.కాలనీకి నల్లాకనెక్షన్ ఇచ్చి వాటర్ అందించాలని కోరారు.సీసీరోడ్లు, డ్రయినేజీలు లేక మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుందని విమర్శించారు.వెంటనే కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరి ంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ నాయకులు బందెల ఎల్లయ్య, వనంరాజు, చింతలశివ, ఈర ,రాహుల్, కొత్త లక్ష్మయ్య, అప్పల రాములు,పల్లెపాటి జయమ్మ పాల్గొన్నారు.



ప్రతి రికార్డు పకడ్బందీగా ఉండాలి

- అవకతవకలకు తావివ్వొద్దు
- ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాలి
- కలెక్టర్ హనుమంత్ కే.జెండగే

నవతెలంగాణ-రామన్నపేట

కార్యాలయంలో ప్రతి రికార్డును పకడ్బందీగా నిర్వహించాలని, అవకతవకలకు తావివ్వొద్దని, ఏ మాత్రం అలసత్వం వహించిన సహించేది లేదని కలెక్టర్ హనుమంత్ కే.జెండగే హెచ్చరించారు.శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని అకస్మికంగా సందర్శించారు. ధరణి రికార్డులను పరిశీలించారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో ఆలస్యం చేయొద్దన్నారు.ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించి, ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేసి పంపించాలని, అక్కడికక్కడ పరిష్కారమయ్యేవి ఉంటే నిర్లక్ష్యం లేకుండా పరిష్కరించాలని తహసీల్దార్, సిబ్బందికి సూచించారు.ఆయన వెంట తహసీల్దార్ లాల్‌బహదూర్, మండల పంచాయతీ ఆఫీసర్ అంజిరెడ్డి తదితరులు ఉన్నారు.



ఐటీఐలలో అడ్మిషన్లకు దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-భువనగిరి

2024 26వ సంవత్సరంలకు రెండోవిడత ఐటీఐ అడ్మిషన్లకు ఈనెల4 నుండి 15 జులై వరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ ఐటీఐ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రయివేట్ ,ప్రభుత్వ ఐటీఐలలో దరఖాస్తు చేసుకున్న తదుపరి మీకు కేటాయించిన ఐటీఐకి రేటు కలిగిన అలాట్‌మెంట్ కాపీతో పాటు అన్ని ఒరిజినల్ ధ్రువీకరణపత్రాలు జిరాక్స్‌తో రావాలని కోరారు.

ఎంపీటీసీకి వీడ్కోలు, సన్మానం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామంలో (సీపీఐ(ఎం) నాయకురాలు) ఎంపీటీసీ గునుగుంట్ల కల్పనా శ్రీనివాస్‌గౌడ్‌కు వీడ్కోలు సమావేశం నిర్వహించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అనాజిపురం మాజీ సర్పంచ్ ఏదునూరి ప్రేమలత మల్లేశం, రెడ్డినాయక్‌తండా మాజీ సర్పంచ్ కున్సోత్ మంజీ నాయక్ మాట్లాడుతూ గతంలో సర్పంచ్‌గా ఇప్పుడు ఎంపీటీసీగా, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షురాలు కల్పనా శ్రీనివాస్‌గౌడ్ ప్రజలకు ఎన్నో సేవలు అందించారన్నారు. పార్టీలకతీతంగా అందర్ని కలుపుకుపోయి గ్రామాభివృద్ధికి ఆమె ఎనలేని సేవ చేశారని కొనియాడారు. గతంలో కూడా ఉత్తమ జిల్లా అవార్డు అందుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచులు,వార్డుసభ్యులు,స్పెషల్ ఆఫీసర్ పంచాయతీ సెక్రెటరీ,అంగన్వాడీ టీచర్లు, పాలసంఘం చైర్మెన్, ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం, ఏఎన్ఎం, ఆశావర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి

- జీఎంపీఎస్ రాష్ట్ర నాయకులు అవిశెట్టి శంకరయ్య

నవతెలంగాణ-రామన్నపేట

తెలంగాణ రైతాంగ సాయుధపోరాట వీరుడు, తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని గొర్రెలు, మేకల పెంపకదారుల సంఘం రాష్ట్ర నాయకులు అవిశెట్టి శంకరయ్య పిలుపునిచ్చారు. మండలంలోని కక్కిరేణి గ్రామంలో సిపిఐ(ఎం) పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి గ్రామప్రజలు, తదితరులు పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు కన్నెబోయిన యాదయ్య అధ్యక్షతన నిర్వహించిన వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు.తెలంగాణ ప్రాంతంలో నిజాం నిరంకుశ పాలన, ఫ్యూడల్ భూస్వామ్యవ్యవస్థకు వ్యతిరేకంగా, దున్నేవాడిదే భూమి కావాలని, వెట్టిచాకిరి పోవాలని భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ ప్రాంత ప్రజల కోసం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చేశాడన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఆనాటి ఉమ్మడి నల్గొండ జిల్లా జనగామ తాలూకా కడవెండి గ్రామంలో 1946 జూలై 4న విస్నూరు దేశ్ముఖ్ అరాచక పాలనను వ్యతిరేకిస్తూ జరిగిన ఊరేగింపులో ప్రజలు ఉవ్వెత్తున పాల్గొనగా, ఆ ఊరేగింపు భూస్వామ్య గుండాల జరిపిన కాల్పుల్లో తుపాకీ తూటాలకు అసువులుబాసిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని ఆయన కోరారు. ఆ సంఘం మాజీ జిల్లా కార్యదర్శి జల్లెల పెంటయ్య మాట్లాడుతూ కక్కిరేణి గ్రామంలో దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు ముందుకు రావాలన్నారు. గొర్లు మేకలు మేపుకొనుటకు ప్రభుత్వ భూములల్లో, గుట్టలు ఉన్న ప్రదేశాలలో గోర్లు మేకలు మేయుటకు జీవో ప్రకారం సొసైటీకి అప్పగించాలని, గతంలో గిద్దెగుట్ట, నల్లగుట్టలకు ఎర్రజెండాలు నాటి, నాలుగు సంవత్సరాలు కేసుల చుట్టూ తిరిగిన ఫలితం దక్కలేదని ఆయన తెలిపారు. అనంతరం ప్రజానాట్యమండలి కళాకారులచే ఆటపాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జీఎంపీఎస్ జిల్లా నాయకులు కల్లూరి నగేష్, మండల నాయకులు వేముల సైదులు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గండిపాక శివ కుమార్, జిల్లా, మండల కళాకారులు దేశపాక రవి, గంటెపాక శ్రీకృష్ణ, పండుగ రాజమల్లు, సాయి, నరేష్, శివ తదితరులు పాల్గొన్నారు.



నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భారతీయ జనతా యువ మోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగుల సమస్యలపై రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కలెక్టరేట్ ముట్టడి నిర్వహించినట్లు తెలిపారు. పోలీసులు జిల్లా వ్యాప్తంగా ముందస్తు అరెస్టులు ఎన్నో చేసినా పోలీసులు వ్యూహాలను ఎదుర్కొని రెండు వర్గాలుగా వీడి రెండుమార్లు కలెక్టర్ లోకి దూసుకెళ్లడానికి ప్రయత్నించగా వారిని అదుపులోకి తీసుకొని తుర్కపల్లి మండలం పోలీస్‌స్టేషన్‌కు, బొమ్మల రామారం మండల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీజేవైఎం నాయకులు మాట్లాడుతూ గ్రూప్-1 మెయిన్స్ కీ 1:50 కాకుండా 1:100 నిష్పత్తిలో ఎంపిక చేయాలన్నారు.గతంలో రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు గ్రూప్-2 లో 783పోస్ట్ లను 2000కు పెంచాలనికోరారు. జీవో నెంబర్ 46ను వెంటనే రద్దు చేయాలి. జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శులు దిండు భాస్కర్ గౌడ్ ,బురుగు మనిగౌడ్, దయ్యాలు కుమారస్వామి, బీజేవైఎం నాయకులు ముక్కర్ల గణేష్, భువనగిరి సదానందంగౌడ్, సైదులు, నగేష్, మంగు నర్సింహారావు, ఎలిజాల శ్రీను, బట్టు క్రాంతి,భుంగమట్ల మహేష్, ప్రవీణ్ ,పబ్బు వంశీ,వినోద్, శ్రీకాంత్, రంజిత్ రెడ్డి,కొలిచెలిమి మల్లికార్జున్, రత్నాపురం ప్రవీణ్, కందరి శ్రీధర్, సిద్ధులు,రత్నాపురం బలరాం,సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.



ఆలేరులో..

ఆలేరుటౌన్: టీఎస్పీఎస్సీపై విద్యార్థి సంఘాలు చలో కలెక్టరేట్ ముట్టడి చేపట్టగా ఆలేరు మండలకేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కాసుల నరేష్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కాంతుల శంకర్, మండల అధ్యక్షుడు కోరటూరి మధు,పట్టణ అధ్యక్షులు బోగ శివలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.స్థానికపోలీస్‌స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గ్రూప్ పోస్టుల సంఖ్య పెంచాలన్నారు. గ్రూప్-1 మెయిన్స్‌కి 1,100 నిష్పత్తి పాటించాలన్నారు. జీవో 46 రద్దు చేయాలన్నారు.నిరుద్యోగభృతి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నిరసన

నవతెలంగాణ-రాజపేట

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు రాణి ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అధికారంలోకి రాక ముందుకు కాంగ్రెస్ మహిళలకు ఇచ్చిన హామీలు మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు 2500 జనవరి నుండి చెల్లించాలన్నారు.పెళ్లయిన వారికి జనవరి నుండి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం చెల్లించాలని 18 ఏండ్లు నిండిన ప్రతి మహిళకు స్కూటీ వెంటనే ఇవ్వాలని పెన్షన్ కూడా జనవరి నుండి 4000 చెల్లించాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు, మహిళా మోర్చా కార్యకర్తలు కాలే రమ్య, రేగొండ విజయలక్ష్మి, రంగ రేణుక, పబ్బుజు స్వప్న, దీప్తి, మౌనిక, తిరుమల, బండి సిద్ధులు, శేఖర్‌రెడ్డి,ఖాజా పాల్గొన్నారు.



నవతెలంగాణ
నమ్మదగిన తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | జులై 06, 2024 | www.navatelangana.com

దేవరకొండ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ ప్రెస్ క్లబ్ నూతన కమిటీని శుక్రవారం స్థానిక పిపిఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు గాదే గిరిధర్‌రావు, అధ్యక్షులు వైయస్ కరుణాకర్, ప్రధాన కార్యదర్శి పసుపులేటి శివప్రసాద్, కోశాధికారి అవిరినేని శ్రీపతిరావు, ఉపాధ్యక్షులు జూలూరి వెంకటయ్యగౌడ్, ముదిగొండ రామదాస్, సింగం నారాయణ, సహాయ కార్యదర్శి దర్శనం విష్ణు, ప్రచార కార్యదర్శి ముసిని అంజన్ తోపాటు14 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శాలులతో ఘనంగా సన్మానించారు.

జీవో 10ని రద్దుచేయాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



అంగన్వాడీ ఉద్యోగుల జి ఓ10 రద్దుచేయాలని,సమ్మె ఒప్పందాలను అమలు చేయాలని శనివారం జరిగే కలెక్టరేట్ ధర్నా జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం సీఐటీయూ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సత్తయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 3వ తేదిన మెమో నంబర్. 1334/ఐ సి డి ఎస్ -1/2024న సర్క్యులర్ జరిచేసిందని ఇందులో 2023సెప్టెంబర్ 5న గత ప్రభుత్వం జారిచేసిన జీఓ నంబర్ 10ప్రకారం 2024ఏప్రిల్ 30నాటికీ 65సంవత్సరాలు నిండిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అంగన్వాడీ టీచర్లకు 1లక్ష, హెల్పర్లకు 50వేలు చెల్లిస్తామని, 65సంవత్సరాలు నిండిన వారి వివరాలు అత్యవసరంగా రాష్ట్ర వ్యాప్తంగా కింది స్థాయి అధికారులు సేకరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నర్సింహ, సైదాచారి, నగేష్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) సీనియర్ నేత రావూరి కన్నుమూత

- నేడు అంత్యక్రియలు

నవతెలంగాణ- హుజూర్‌నగర్ రూరల్



సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు రావూరి నర్సింహారావు (80) కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో ఉన్న ఆయన శుక్రవారం మండలంలోని లింగగిరి గ్రామంలో తుది శ్వాస విడిచారు. ఆయనకు భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయన లింగగిరి గ్రామంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించడంలో కీలక భూమిక పోషించారు. 1979-80 సంవత్సరంలో గ్రామంలో దొరల పెత్తనం, పాలేర్ల విధానం కొనసాగేది. దీని నుండి విముక్తి చేయడం కోసం నేతాజీ యుజన సంఘం ఏర్పాటు చేసి దాని ద్వారా రాత్రి బడులు నిర్వహించారు. దాని ద్వారా పాలేర్లను సమీకరించి పాఠశాలలో వారికి సమాజం గురించి ఆలోచన రేకెత్తించడంలో ఆయన కృషి ఎనలేనిది. తదనంతరం గ్రామంలోని యువత చెడు మార్గాలు పట్టకుండా ఉండేందుకు, శారీరకంగా ధృడంగా తయారు చేసేందుకు గాను 1981 ప్రాంతంలో కర్రసామును నేర్పించారు. దీనికి ఆకర్షితులైన గ్రామంలోని యువకులు పెద్ద మొత్తంలో తరలివచ్చి స్వచ్ఛందంగా కర్రసాము నేర్చుకునేవారు. గ్రామంలో ఉన్న దొరల పెత్తనానికి వ్యతిరేకంగా యువతను సమీకరించడంలో రావూరి పాత్ర ఎనలేనిది. అలా నేతాజీ యువజన సంఘంలో పనిచేస్తున్న ఉత్సాహవంతులతో గ్రామంలో డివైఎఫ్ఐ సంఘాన్ని నిర్మించారు. యువజన సంఘం కార్యక్రమాలు జోరందుకున్నాయి. దీని నుండి పార్టీ నిర్మాణానికి బీజం పడింది. ఈ క్రమంలోనే తాలూకా పార్టీ సహకారంతో భూస్వాములకు, దొరల పెత్తంనానికి వ్యతిరేకంగా యువతను మలచడంలో ఆయన ఎనలేని కృషి చేశారు. ఈ క్రమంలో గ్రామంలో ఎన్ని అడ్డంకులు వచ్చినా యువతను సన్మార్గంలో పయనించేలా చేశారు. ఆ నాటికి గ్రామంలో సంక్రాంతి పండుగ వచ్చిందంటే కోళ్లపందాలతో సమీపంలోని మామిడితోటల్లో పందాలు ఆడేవారు. ఇలాంటి వ్యసనాలనుండి యువతను సన్మార్గంలో నడిపేందుకు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడలకు అంకుర్పాణ చేశారు. అప్పటి నుండి కోళ్ల పందాలు వదిలి గ్రామం మొత్తం ఒక్కతాటి పైకి వచ్చి సంక్రాంతి క్రీడలు ఘనంగా నిర్వహించడం ఇప్పటికీ ఆనవాయితీగా వస్తుంది. దీనికి బీజం వేసింది రావూరి నర్సింహారావు అనేచెప్పాలి. ఈ పరిణామ క్రమంలో ఈయనతో పాటు కామ్రేడ్ ఖాజా, ఎలకరాజుల కాశయ్య, శీలం మోష, తురక పిచ్చయ్య తదితరులు గ్రామంలో బలమైన కమ్యూనిస్టులుగా ఎదిగారు. వీరి స్ఫూర్తితోనే తరువాత గ్రామంలో ఎంతో మంది యువత కమ్యూనిస్టులుగా మారారు. ఆ తర్వాత జరిగిన అనేక పంచాయతీ ఎన్నికల్లోనూ బలమైన పార్టీగా నిలిచింది. పార్టీ గ్రామ కార్యదర్శిగా రెండు పర్యాయాలు ఆయన పనిచేశారు. నల్లగొండ ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమంలో ఎన్నో ఒడిదుడుకులు వచ్చినప్పటికీ ఆయన మాత్రం చెక్కుచెదరలేదు. మనోధైర్యంతో ఆయన చివరి స్వాస వరకూ కమ్యూనిస్టుగానే బతికారు.

నర్సింహారావు మృతి పట్ల పలువురి సంతాపం

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు రావూరి నర్సింహారావు శుక్రవారం మరణించగా ఆ పార్టీ నాయకులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ మాట్లాడుతూ నర్సింహారావు మృతి పార్టీకి తీరని లోటన్నారు. లింగగిరి గ్రామంలో రెండు పర్యారులు శాఖ కార్యదర్శిగా ఆ గ్రామంలో కమ్యూనిస్టు పార్టీకి ఎనలేని కృషిచేశారని, రైతు సంఘం నాయకుడిగా కూడా పనిచేశారని తెలిపారు.

పోలీసులను సస్పెండ్ చేయాలని ధర్నా

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



యాదగిరిగుట్ట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో తెలంగాణతల్లి విగ్రహానికి ఎదురుగా నిబంధనలకు విరుద్ధంగా దుకాణాలు వెలుస్తున్నందున నిలదీసిన బీఆర్ఎస్ నాయకులను స్థానిక పోలీస్ స్టేషన్‌కు పిలిపించి విచక్షణారహితంగా థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసు అధికారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీకి కొమ్ముగాస్తూ ప్రశ్నించిన వారిపై విచక్షణారహితంగా పోలీసులు దాడి చేయడం సరికాదని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట పీఏసీఎస్ చైర్మెన్ ఇమ్మడి రాంరెడ్డి,బీఆర్ఎస్ యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు పాపట్ల నరహరి, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్‌బాబా, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆరె యాదగిరిగౌడ్, ఆరె.శ్రీధర్‌గౌడ్, బాలయ్య, రేపాకస్వామి, వీరేశం, బిట్టు కుమార్, సతీష్‌బాబా, వాసం రమేశ్, శారాశి రాజేష్, క్రాంతి, కిష్టయ్య మహేందర్ పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సకాలంలో వర్షాలు కురవాలని పాడిపంటలు పండాలని సర్వజనులు, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ నార్కట్‌పల్లి పట్టణంలోని సారాయి-మీర్-ఆలం మస్జిద్‌లో ముస్లిం సోదరులు శుక్రవారం ప్రత్యేక నమాజు చేసి ప్రార్థించారు. సకాలంలో వర్షాలు కురిసి చెరువులు కుంటలు నిండాలని, మూగజీవులకు ఆహారం అందుబాటులో ఉండాలని ప్రార్థించారు.. ఈ కార్యక్రమంలో మౌలానా జూబేర్, మస్జిద్ ఇమామ్ హఫీజ్ మొహమ్మద్ మతిన్, ఎండి సర్వర్ అలీ, యాసీన్ ఖాన్, ఎండి సాదత్ అలి, మన్సూర్ ఖాన్, యూసుఫ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ ప్రజాసంఘాల విస్తరణకు నడుం బిగించండి

సీపీఐ జాతీయ సమితి పల్లా వెంకటరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



సూర్యాపేట జిల్లా వ్యాపితంగా సీపీఐ పార్టీ విస్తరణకు ప్రజా సంఘాల నిర్మాణానికి సీపీఐ శ్రేణులు ఉద్యమించాలని భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయం బొమ్మగాని ధర్మభిక్షం భవన్‌లో జరిగిన పార్టీ కార్యవర్గం, కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో విద్యార్థి, యువజన, రైతు, వ్యవసాయ, మహిళా, కార్మిక రంగాలను విస్తరింప చేయటం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉంటారని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న హమాలీ ట్రాక్టర్ ఆటో డ్రైవర్స్ భవన నిర్మాణ కార్మిక రంగాలను క్షేత్రస్థాయిలో నిర్మించడం ద్వారా అనేకమంది యువ నాయకులు తయారవుతారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేసేందుకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, కలసి రాని చోట ఇతర పార్టీలతో అవగాహన కుదుర్చుకోవాలని, సాధ్యమైనంతవరకు స్థానిక ఎన్నికల్లో ఎక్కువ సర్పంచి ఎంపీటీసీలు గెలుచుకొని క్రియాశీలకంగా మారాలన్నారు. యల్లావుల రాములు అధ్యక్షతన నిర్వమించిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్నా చంద్రశేఖర్ ప్రసంగించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, ఉస్తేల నారాయణరెడ్డి యల్లంల యాదగిరి, ధూళిపాళ ధనుంజయ నాయుడు, మండవ వెంకటేశ్వర్లు, కంబాల శ్రీనివాస్, బద్దం కృష్ణారెడ్డి, బత్తినేని హనుమంతరావు,పోకల వెంకటేశ్వర్లు, దేవరం మల్లీశ్వరి, అనంతుల మల్లీశ్వరి, బూర వెంకటేశ్వర్లు, ఉప్పతల కోటమ్మ, రెమిడాల రాజు, చేపూరి కొండలు తదితరులు పాల్గొన్నారు.

'జీపీ కార్మికులకు పెండింగ్ వేతనాలివ్వాలి'

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్



రాష్ట్రంలోని గ్రామపంచాయతీల కార్మికుల సమస్యలు పరిష్కరించి గ్రామపంచాయతీ కార్మికులకు న్యాయం చేయాలని గ్రామపంచాయతీల యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్ కోరారు.శుక్రవారం భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్యభవన్‌లో గ్రామపంచాయతీ కార్మికుల జిల్లా కమిటీ సమావేశం నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12,769 గ్రామపంచాయతీలో పని చేస్తున్న ఎలామంది మల్టీపర్పస్ వర్కర్స్ అతి తక్కువ వేతనాలకు నెలకు రూ.9500తో కాలమెళ్లదీస్తున్నారన్నారు.ఇచ్చేదే తక్కువ వేతనం, ఆ వేతనం కూడా నెలలతరబడిగా పెండింగ్‌లో ఉండడంతో కార్మికులకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు.గ్రామపంచాయతీలలో శ్రమ చేస్తున్న సమయానికి వేతనాలివ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. 30శాతం ఫిట్‌మెంట్ గ్రామపంచాయతీ కార్మికులకు వర్తింపచేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలను ఇవ్వాలని కోరారు. సుమారు 60 వేల మంది సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు దాసరి పాండు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఫైళ్ల గణపతిరెడ్డి, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి గడ్డం ఈశ్వర్ ,రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ రాష్ట్ర కమిటీ సభ్యులు మంద యాదగిరి, ఐలయ్య, నాయకులు ఐలయ్య, కృష్ణయ్య, సలీం, అనిత ,పరుశరాం, దశరథ, శ్రీధర్ పాల్గొన్నారు.



ఎన్నికల హామీలను అమలు చేయాలని వినతి

నవతెలంగాణ-నకిరేకల్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానన్న హామీని వెంటనే అమలు చేయాలని కోరుతూ బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం ఉప తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిగుంట్ల సాయన్న మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలు చేయాలన్నారు. రైతులకు కరెంటు కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్తును అందించాలని డిమాండ్ చేశారు. ఆయిల్ ఫామ్ తోటలకు ఎకరానికి రూ. 10,500 సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు కొండేటి శ్రీను, చినేని జానీ, మండల ఉపాధ్యక్షుడు తీగల రమేష్, కనుక మనోహర్, ఆవురెండ్ల బద్రీ, వజ్జ అంజయ్య పాల్గొన్నారు.

దుబ్బ పద్మ కుమారస్వామి కి సన్మానం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



మండలంలోని గుండ్రాంపల్లి గ్రామ ఎంపీటీసీ దుబ్బ పద్మ కుమారస్వామి ఎంపీటీసీగా ఐదేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్, మాజీ ఎంపీటీసీ బండ కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ అంజయ్య దోర్నాల రామచంద్రం మాజీ దేవస్థాన కమిటీ చైర్మన్ బత్తుల సత్తయ్యగిపగోని నరసింహ మాజీ వార్డు సభ్యులు చెరుకు స్వామి, బస్సు మధుసూదన్,అంబాల ప్రవీణ్ కుమార్, బొడిగె బాలరాజ్, మత్స్య సంఘం అధ్యక్షుడు అన్నెబోయిన రమేష్, కాసర్ల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

రజతోత్సవ ఉత్సవాలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్



ఈనెల 7న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే మాదిగ దండోరా రజతోత్సవ వేడుకలను మాదిగ, మాదిగ ఉప కులాలు గ్రామ, గ్రామాన అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబా బు మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు.మూడు దశాబ్దాల కింద 1994లో ఏర్పాటైన మాదిగ ఎమ్మార్పీఎస్ రజతోత్సవ ఉత్సవాలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సహామంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాదిగ మేధావులు హాజరవుతున్నట్టు తెలిపారు.మాదిగ దండోరా ఉద్యమం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిగా ఏర్పడి ఏబీసీడీ వర్గీకరణే లక్ష్యంగా 30 ఏండ్లుగా ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. కవులు, కళాకారులు,మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు, రజతోత్సవ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్‌చార్జి బాణాలఅబ్రహం, పట్టణ అధ్యక్షుడు ఏర్పుల చిన్నిమాదిగ మండలాల అధ్యక్షులు బొల్లెపోగు స్వామి, కందుకూరి నాగేశ్వర్‌రావు, కొత్తపల్లి శ్రీనుమాదిగ, పిడమర్తి బాబురావు, నూకపొంగురాంబాబు, సోమనర్సయ్య గురువయ్య, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలతో సతమతమౌతున్న ప్రజలు

పట్టించుకోని పాలకులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలంలోని హన్మాపురం గ్రామంలోరాత్రిపూట వీధిలైట్లు లేక చిమ్మ కటితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఎక్కడికక్కడ గడ్డి పెరిగి దోమలతో విషజ్వరాలబారిన పడినా పట్టించుకునే నాథుడే లేడని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ విమర్శించారు. సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో భాగంగా భువనగిరి మండల పరిధిలోని హన్మాపురం గ్రామంలో ఆ పార్టీ శాఖ ఆధ్వర్యంలో వార్డు వార్డు తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ పాలక వర్గం లేకపోవడంతో ప్రజా సమస్యలను పట్టించుకోని నాథుడే కరువయ్యాడన్నారు.గ్రామంలో ఎక్కడ చూసిన సమస్యలే స్వాగతం పలుకుతున్నాయని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో మంచినీళ్ల సమస్య, వీధిలైట్ల సమస్య, దోమల బెడద, రోడ్లు, డ్రయినేజీ లాంటివి పెద్దఎత్తున ఉన్నాయని, వాటిని తీర్చడానికి వెంటనే గ్రామ సభ సమావేశాన్ని నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక అధికారి కృషి చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడుస్తున్నా తాను ఇచ్చిన హామీలలో ముఖ్యమైనవి ఇళ్లు,స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు తక్షణం లేని వారందరికీ ఇవ్వాలని కోరారు.భూమిలేని పేదలందరికీ కూడా ఆర్థికసాయం అందిస్తానన్న ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకుని అమలు చేయాలని కోరారు. గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం వారం రోజులలోపు అధికారులు చర్యలు తీసుకోకపోతే పార్టీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి మోటె ఎల్లయ్య, నాయకులు రాగాల రాజేశ్వర్, తోటకూరి నాగరాజు, కుసుమ మధు, గ్రామ ప్రజలు రంగా నారాయణ, చందుపట్ల మల్లయ్య, మూడుగుల ఎల్లయ్య తుమ్మేటి అంజయ్య బుచ్చాల కొండలు, మూడుగుల నరసింహ, నాయిని బాలయ్య, శ్రీను, నర్సింహ, నరేష్ పాల్గొన్నారు.

ఆయిల్ ఫాం సాగుపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-నల్లగొండడెస్క్



పెన్‌పహాడ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా ఉద్యాన అధికారి కన్న జగన్ ఆధ్వర్యంలో ఆయిల్ ఫాం సాగు పై శుక్రవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్ తో కలిసి రైతులతో మాట్లాడుతూ మార్కెట్లో డిమాండ్ ఉన్న ఆయిల్ ఫాం తోటలను సాగు చేసి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని తెలిపారు. ఆయిల్ ఫాం తోట నాటిన నాలుగవ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుందన్నారు. ఆయిల్ ఫాం సాగు చేసే రైతులకు ప్రభుత్వం డ్రిప్పుకి, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందని తెలిపారు. బిందు సేద్యంపై ఎస్సీ, ఎస్టీ రైతులకు వంద శాతం బీసీ సన్న చిన్న కారు రైతులకు 90శాతం ఇతర కేటగిరి రైతులకు 80 శాతం రాయితీ కలదని, ఎరువులు మరియు అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూ.4200 చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం ఇవ్వనున్నట్టు తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో సాగు చేసిన రైతులందరికీ ఎకరానికి 4200 చొప్పున వారి ఖాతాలో జమ చేసినట్టు తెలిపారు. మండలంలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులకు పంట సాగులో తీసుకోవలసిన మెలకువలను వివరించారు. నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్ ఫాం పంటను సాగు చేసి, అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఒక ఎకరానికి 57 మొక్కలను 9 మీటర్ల దూరంలో నాటుకోవాలని, నాటిన నాలుగో సంవత్సరం నుండి దిగుబడి మొదలవుతుందని, ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ సూర్యాపేట మేనేజర్ శశి కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు సంధ్య, మనోజ్ కుమార్, గోపి, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, సుధాకర్ రెడ్డి మరియు రైతులు తూముల ఇంద్రసేనారెడ్డి, తూముల నవీన్, మోహన్‌రెడ్డి, తోడి రంగారెడ్డి, గంగిరెడ్డి రవీందర్‌రెడ్డి, తమన్నబోయిన మాధవరావు, బత్తిని అంజయ్య, తూముల ధర్మారావు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి వికలాంగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



ఎన్నికల సమయంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులకు. చేనేత కార్మికులకు 6 గ్యారంటీల్లో రూ.4వేల పెన్షన్ అలాగే దివ్యాంగులకు కూడా రూ.6000 పెన్షన్ అధికారంలోకి రాగానే డిసెంబర్ నుండి అమలు చేస్తామని హామీ ఇచ్చారు వెంటనే నిలబెట్టుకోవాలని ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వికలాంగులతో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. డిసెంబర్ నెల నుండి పెంచిన పింఛన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జి ములకలపల్లి రవి మాదిగ ,వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ నాయకులు కర్ల విజయరావు, జిల్లా అధికార ప్రతినిధి పేరేల్లి బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.జహీర్ బాబా, మహిళ రాష్ట్ర నాయకురాలు రావి స్నేహలత చౌదరి ,వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు చింత సాంబయ్య, జిల్లా కార్యదర్శి మిద్దె సైదులు, జిల్లా నాయకులు పేర్ల సోమయ్య యాదవ్, గుండు శ్రీనివాస్ గౌడ్, గార్లపాటి వెంకట్ రెడ్డి, జిల్లా మహిళ నాయకురాలు దాచేపల్లి నాగమణి,ధారావత్ పద్మ,, నాయకులు కాలం శ్రీనివాసరావు, ఇంద్రాల పిచ్చయ్య, జంజీరాల సుధాకర్, తిప్పర్తి బిక్షం దున్నపోతుల కార్తీక్, శ్రీను,రామచంద్రు , జంపయ్య ఉప్పునూతల నరసయ్య గోపి, రాంబాబు, సొందు, నగేష్, పాల్గొన్నారు.

సంతోష్‌గౌడ్‌ను విడుదల చేయాలంటూ నిరసన

నవతెలంగాణ-రాజపేట



రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నిరుద్యోగుల జేఏసీ అఖిలపక్షాల ఆధ్వర్యంలో టీజీపీఎస్సీ ముట్టడికి పిలుపు నివ్వడంతో బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు పల్లె సంతోష్ గౌడ్‌ను శుక్రవారం ఉదయం ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ పల్లె సంతోష్‌గౌడ్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ అరెస్టును ఖండిస్తూ పల్లె సంతోష్‌గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై పలు ఆరోపణలు చేశారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అయినటువంటి నిరుద్యోగ భృతి జాబ్ క్యాలెండర్‌ను వెంటనే ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల సెక్రెటరీ జనరల్ సందుల భాస్కర్‌గౌడ్, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేష, జాల మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్, సీనియర్ నాయకులు బిల్ల శ్రీనివాస్ నియోజకవర్గ యువ నాయకులు మోత్కుపల్లి నవీన్, రెడ్డబోయిన రాజు, మంత్రాల సుమన్ కోయ బాలరాజు, మోత్కుపల్లి బాలకృష్ణ వరిమాడ్ల బాలకృష్ణ తండా వెంకటేష్ మార్కశివగౌడ్, తండా వెంకటేష్‌గౌడ్, నీల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రులను తనిఖీ చేసిన జిల్లా మెడికల్ టీం

ఆస్పత్రిని తనిఖీ చేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ వో యశోద

నవతెలంగాణ-మోత్కూర్



మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రులను, మెడికల్ షాపులను శుక్రవారం జిల్లా మెడికల్ టీం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ వో యశోద ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యుల టీం ఆస్పత్రులను తనిఖీ చేసి లైసెన్స్, అనుమతి పత్రాలు, డాక్టర్ల సర్టిఫికెట్లు ఉన్నాయా లేదా అన్నది పరిశీలించారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా చెరువుకట్ట ప్రాంతంలో జీఎస్ఎం పేరుపై నడుస్తున్న వెంకటసాయి ఆస్పత్రిని సీజ్ చేశారు. గిరిధర్ ఆస్పత్రికి సంబంధించిన సర్టిఫికెట్లు సబ్ మిట్ చేయాలని ఆదేశించారు. అక్షయ ల్యాబ్ లో స్కానింగ్ కుసంబంధించిన రేట్లను డిస్ ప్లే చేయాలని, ప్రతి శనివారం వచ్చే డాక్టర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిగతా ఆస్పత్రులకు సంబంధించిన రికార్డులను సబ్ మిట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీం మెంబర్లు డాక్టర్ సుమన్ కల్యాణ్, సబ్ యూనిట్ ఆఫీసర్లు మదన్ మోహన్, తాడూరి వెంకన్న, హెల్త్ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్ ఇస్తారి, హెచ్‌ఈవో భాస్కర్ రాజు, హెల్త్ అసిస్టెంట్ వెంకన్న, డీఈవో మధు పాల్గొన్నారు.

బస్సులు నడిపించాలంటూ విద్యార్థుల రాస్తారోకో

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం పుట్టగూడెం గిరిజన తండా, కొండేరు చెరువు గ్రామం చెందిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు శుక్రవారం సాయంత్రం రాజపేట మహాత్మా గాంధీ కూడలి వద్ద రాస్తారోకో చేశారు. బస్సులను ఇతర వాహనాలను ఆపి ఆందోళన చేపట్టారు. సకాలంలో తమకు ఉదయం సాయంత్రం బస్సులను నడిపించాలంటూ నినాదాలు చేశారు. బస్సు డ్రైవర్ నచ్చ చెప్పినప్పటికీ ఆందోళన విరమించలేదు. కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం మండల శాఖ అధ్యక్షులు ఇంజ నరేష్ విద్యార్థులకు నచ్చజెప్పి ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఫోన్ ద్వారా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకెళ్లారు. రెండు రోజుల్లో సమస్యను పరిష్కరించన్నట్లు ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు ఇంజ నరేష్ తెలిపారు. దీంతో విద్యార్థులు ఆందోళన విరమించారు.

5
నవతెలంగాణ
నమ్మదగ్గ తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | జులై 06, 2024 | www.navatelangana.com

డెంగ్యూ, మలేరియా వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-శాలిగౌరారం

ప్రస్తుతం వానా కాలం సీజన్‌లో డెంగ్యూ మలేరియా వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ సూర్య శిల్ప అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పలువార్డుల్లో ఆమె సందర్శించారు. నీటిని నిల్వ ఉంచడంవల్ల ఈగలు, దోమలు చేరి వృద్ధిచెందుతాయని అవి మనలిని కరిచినపుడు డెంగ్యూ, మలేరియా వ్యాధులు సంక్రమిస్తాయని ప్రజలకు అవగాహనా కలిపించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కప్పల పద్మావతి,మయూరి, ఆశా వర్కర్ గుణవతి తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నల్గొండ జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేకాధికారిగా జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి శుక్రవారం పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ మేరకు ఆయన జిల్లా పరిషత్ కార్యాలయానికి వెళ్లి స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలను చేపట్టారు. జిల్లా పరిషత్ చైర్మన్ల పదవీకాలం ఈ నెల 4తో ముగిసి పోవడంతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లా ప్రజాపరిషత్ లకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ జిల్లా పరిషత్తు ప్రత్యేక అధికారిగా పదవి బాధ్యతలను స్వీకరించారు. జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు, మిషన్ భగీరథ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈ పంచాయతీరాజ్ భూమన్న, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసరావు, ఇతర ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, సిబ్బంది జిల్లా కలెక్టర్ ను శాలువా, పూలమాలలతో స్వాగతం పలికారు.

బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలి



- మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు

నవతెలంగాణ,-మిర్యాలగూడ

పదవీకాలం పూర్తి చేసుకున్న ప్రజాప్రతినిధులు బి.ఆర్.ఎస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు శుక్రవారం పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పదవీకాలం పూర్తి చేసుకున్న ఎంపీపీ , జెడ్పీటీసీ, ఎంపీటీసీ, జెడ్పి , మండల కోఆప్షన్ సభ్యులకు ఆత్మీయ సన్మానం నిర్వహించి మాట్లాడారు ప్రజాసేవ చేసేందుకు పదవులు అవసరం లేదని అహర్నిశలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలని సూచించారు. బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో తండాలను గ్రామపంచాయతీలుగా చేసి అన్ని రంగాలలో అభివృద్ధి చేశామన్నారు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రధాన రోడ్లు లింకు రోడ్లు బీటీ రోడ్లు గా మార్చామని తెలిపారు కార్యకర్తలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.రాబోయే సర్పంచి ఎంపీటీసీ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఇచ్చిన హామీలు నెరవేర్చటంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని విషయాన్ని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. రాబోవు ఎన్నికల్లో గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ఉండి బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, డి సి ఎం ఎస్ వైస్ చైర్మెన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మాజీ జడ్పి కోఆప్షన్ సభ్యులు మోషీన్ అలీ,మాజీ ఎంపీపీలు నూకల సరళహనుమంత రెడ్డి ,పోకల శ్రీవిద్య ,బాలాజీ నాయక్, జడ్పిటిసిలు లలిత హాతిరాం నాయక్ సేవియా నాయక్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు పాలుట్ల బాబయ్య నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి , చిర్ర మల్లయ్య యాదవ్,ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి, వీర కోటిరెడ్డి,తదితర నాయకులు ఉన్నారు.

జలశక్తి అభియాన్ పనులు బాగున్నాయి

- సంతృప్తి వ్యక్తం చేసిన జాయింట్ సెక్రెటరీ వేద వీఆర్ ఆర్య
- వనమహోత్సవంలో పాల్గొన్న కేంద్ర బృందం

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



నల్గొండ జిల్లాలో జలశక్తి అభియాన్ పనులు బాగుండడం పట్ల కేంద్ర జల శక్తి అభియాన్ జాయింట్ సెక్రెటరీ వేద వీర్ ఆర్య సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో అమలు చేస్తున్న జలశక్తి అభియాన్ పనుల పరిశీలన నిమిత్తం మూడు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా కేంద్ర జల శక్తి అభియాన్ జాయింట్ సెక్రటరీ బృందం శాస్త్రవేత్త దివాకర్ మహంతాతో కలిసి శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి తో సమావేశమైంది.ఈ సందర్భంగా జల శక్తి అభియాన్ పథకం కింద నల్గొండ జిల్లాలో చేపట్టిన పనులను జిల్లా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేంద్ర బృందానికి వివరించారు. జిల్లాలో జలశక్తి అభియాన్ పనులను ఇంకా పెద్ద ఎత్తున చేపడుతామని ,100 శాతం పనులను విజయవంతం చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సందర్భంగా జల శక్తి అభియాన్ పై డిఆర్డిఏ నాగిరెడ్డి వివరించగా, తాగునీటి అంశాలపై ఆర్డబ్ల్యూఎస్ ఈ వెంకటేశ్వర్లు,వ్యవసాయ శాఖ పై జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, ఉద్యాన అంశాలపై జిల్లా హార్టికల్చర్ అధికారి సంగీతలక్ష్మి వివరించారు.అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో కేంద్ర బృందం పాల్గొంది. ఈ కార్యక్రమాలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మి, వివిధ శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

13,14,15 తేదీల్లో ...
ఎస్ఎఫ్ఐ విద్య వైజ్ఞానిక శిక్షణా తరగతులు

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్



నవతెలంగాణ-చండూరు

ఈ నెల 13, 14, 15 తేదీల్లో నకిరేకల్ పట్టణ కేంద్రంలో జరిగే విద్య వైజ్ఞానిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక డాన్‌బోస్కో జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ విద్య వైద్యానికి శిక్షనా తరగతుల కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్య ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులకు ఈ శిక్షణా తరగతులకు జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేయబడిన విద్యార్థి ప్రతినిధులు సుమారు 200 మంది హాజరు అవుతారని అన్నారు. విద్యార్థి నాయకులకు అనేక క్లాసులు బోధించి వారిలో నైపుణ్యతను పెంచడం కోసం ఈ శిక్షణ తరగతులు ఉపయోగపడతాయన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల పైన నీట్ పరీక్ష తక్షణమే రద్దుచేసి దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. ఈసమావేశంలో సీఐటీయూ చండూరు మండల సహాయ కార్యదర్శి ధనుంజయ్, ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి రాకేష్ శివ శివారెడ్డి మనోజ్ కుమార్ రాజేష్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ డెస్క్ : ఈ నెల 13, 14, 15 తేదీలలో నకిరేకల్ పట్టణ కేంద్రంలో జరిగే విద్య వైజ్ఞానిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఈ శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలను నాంపల్లి మండల కేంద్రంలో విడుదల చేసి మాట్లాడారు. ఈ శిక్షణ తరగతులకు జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేయబడిన విద్యార్థి ప్రతినిధులు సుమారు 200 మంది హాజరు అవుతారని అన్నారు. అనంతరం నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా మహేష్, నవీన్ మహిళా విభాగం నుంచి పూజిత ధనలక్ష్మి చంద్రకళ కమిటీ సభ్యులు శివ ,రాజశేఖర్, సాయికుమార్, సురేష్, బన్నీ దుర్గ ప్రసాద్, ఈసమావేశంలో ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి పాల్గొన్నారు.

వృద్ధులకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేల పింఛన్ ఇవ్వాలి

- ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధానకార్యదర్శి వనం ఉపేందర్



నవతెలంగాణ-చౌటుప్పల్

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పెట్టిన విధంగా వృద్ధులు, వితంతువులు, గీత, చేనేత కార్మికులకు నాలుగువేలు, వికలాంగులకు ఆరువేల రూపాయల పింఛన్ ఇవ్వాలని డిమాండ్‌చేస్తూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్‌డీ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం చౌటుప్పల్ ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో జిల్లా ప్రధానకార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడుస్తున్నా పింఛన్లు పెంచకపోవడంతో వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పింఛన్ల కోసం నూతన దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరుచేయాలని డిమాండ్‌చేశారు. ఆదాయ పరిమితి విధిస్తూ తెచ్చిన జీఓ 17ను రద్దుచేయాలన్నారు. వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ప్రతి నెలా 5వ తేదీలోపు పింఛన్లు పంపిణీచేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం డివిజన్ అధ్యక్షులు తుంగ భూపాల్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి ఏర్పుల శివయ్య, మండల అధ్యక్షులు సంజీవ, శంకర్, పోదుగల్ల యాదమ్మ, నర్సిరెడ్డి, నిర్మల, మల్లారెడ్డి, మహేశ్, కృష్ణమూర్తి, శేఖర్ పాల్గొన్నారు.



భూమి, ఇండ్లు కోల్పోతున్న బాధితులు ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని చిన్నకొండూరు రోడ్డు విస్తరణలో భాగంగా స్థానికంగా నివాసముంటూ భూమి, ఇండ్లు, దుకాణాలు కోల్పోతున్న బాధితులు శుక్రవారం హైదరాబాద్‌లోని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ అధికారులు 66 ఫీట్ల విస్తీర్ణంతో రోడ్డు పనులను చేపడుతున్నట్టు చెప్పారని తెలిపారు. రోడ్డు విస్తరణ 66 ఫీట్లకు చేపడితే నివాసముంటున్న ఇండ్లు, దుకాణాలు పూర్తిగా కోల్పోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. ఆ రోడ్డులోని దుకాణదారులు తీవ్ర నష్టపోతారని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ బాధితులకు అండగా ఉంటానని, ఎవరికీ ఎక్కువ నష్టం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరూ భయాందోళనకు గురికావద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొగుదాల రమేశ్‌గౌడ్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, డాకోజి లక్ష్మీనారాయణ, దాడి సురేందర్‌రెడ్డి, చింతల తిరుమల్‌రెడ్డి, ఎమ్‌డి.రేష్మ, చింతకింది నర్సింహగౌడ్, బొబ్బిళ్ల శ్రీరాములు, ధనేశ్, గంగాపురం శ్రీనివాస్, మామిడి రాములు, పాశం వెంకయ్య యాట ప్రవీణ్, అజయ్, పాండాల మల్లేశ్, కిరణ్, రాజపేట అశోక్‌గౌడ్, మహేశ్ పాల్గొన్నారు.

గురుకుల ఉపాధ్యాయల నిరసన

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గురుకులాల ఉమ్మడి టైం టేబుల్ ఉపాధ్యాయుల పైన తీవ్రమైన ఒత్తిడి కలిగించేలా, విద్యార్థుల పైన మానసిక ఒత్తిడి కలిగించేలా ఉందని ఎస్ఎల్బిసి నల్లగొండ లో గల మైనారిటీ గురుకుల పాఠశాలలో టియస్ యుటిఎఫ్ కమిటీ ఆధ్వర్యంలో భోజన విరామంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ టైం టేబుల్ వల్ల విద్యార్థులు మానసిక ఆందోళన తో విద్యకు దూరమయేటువంటి అవకాశం ఉంది. కావున టైం టేబుల్ వెంటనే ఉపసంహరించుకొని గతంలో ఉన్న టైం టేబుల్ కొనసాగించాలని జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు ఎడ్ల సైదులు, యుటిఎఫ్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి పెరిక శంకర్ లు డిమాండ్ చేశారు. ఉమ్మడి గురుకులాల నూతన టైం టేబుల్ వెంటనే ఉపసంహరించుకోవాలి, ఉపాధ్యాయుల ప్రమోషన్లు ట్రాన్స్ఫర్లలో మహిళల సీనియార్టీని కామెంట్ ఉమెన్ సీనియార్టీ లిస్టు ద్వారా నియామకాలు జరపాలి. జీవో 317 ప్రకారం జోనల్ కేటాయింపులో సీనియార్టీ లోపాలు, ఎస్సీ, ఎస్టీ కేటాయింపులో జరిగిన లోపాలు సవరించాలని డిమాండ్ చేశారు. నూతన ఉద్యోగులు రావడం వల్ల , కలెక్టర్ ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా ఒప్పంద ప్రాతిపదికను నియమితులై గత 15 సంవత్సరాలుగా జనరల్ సొసైటీలో ఉంటూ మైనార్టీ సొసైటీలో పనిచేస్తున్న ఉర్దూ టీచర్లు, హిందీ టీచర్లు ఉద్యోగ భద్రత కోల్పోతున్న వారిని కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా గుర్తిస్తూ ఆయా స్థానాల్లో కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కో ఆర్డినేటర్ కొత్త సైదులు, నల్గొండ మైనారిటీ గురుకుల ఉపాధ్యాయ పాఠశాల బృందం పాల్గొన్నారు.

కేంద్ర ఎన్నికల సంఘానికి తుది లెక్కల నివేదిక అందజేత

- ఢిల్లీకి బయలుదేరిన కళ్యాణ్ కుమార్ దాస్
- వీడ్కోలు పలికిన కలెక్టర్ నారాయణ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



పార్లమెంటు ఎన్నికలలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం జిల్లాకు నియమించబడిన 2012 ఐఆర్ఎస్ బ్యాచ్ అధికారి కళ్యాణ్ కుమార్ దాస్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోటీ చేసిన అభ్యర్థుల తుది లెక్కలను నిర్ధారించి ఎన్నికల సంఘానికి నివేదించారు. తుది లెక్కల నిర్ధారణ, నివేదికల సమర్పణ నిమిత్తం గత నెల 27 న ఆయన జిల్లాకు వచ్చారు. గురువారం అభ్యర్థుల తుది లెక్కలను నిర్ధారించి కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించి శుక్రవారం ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి ఆయనకు వీడ్కోలు పలికారు. శాలువా, మొమెంటో లతో సత్కరించారు. పార్లమెంటు ఎన్నికల్లో వ్యయ పరిశీలకులుగా జిల్లాకు సేవలందించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, ఎన్నికల విభాగం డిటి విజయ్, సహాయ ఎన్నికల అధికారి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఒలంపియాడ్‌లో గ్రీన్‌గ్రోవ్ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-చౌటుప్పల్

జాతీయస్థాయిలో గత మార్చిలో సెమ్స్ ఒలంపియాడ్ వారు నిర్వహించిన సైన్స్, ఇంగ్లీష్, మ్యాథ్స్, సోషల్ విభాగాల్లో చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని గ్రీన్‌గ్రోవ్ విద్యార్థులు పాల్గొని జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచారు. సైన్స్ విభాగంలో ఎస్.సాయివర్షిత్‌రెడ్డి రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించారు. ధర్మజ ద్వితీయ ర్యాంకు సాధించారు. గణిత విభాగంలో బి.భవిష్య ద్వితీయ స్థానంలో నిలిచారు. 5,6,7,8,10 ర్యాంకులను అక్షర, అక్షయ్, సహస్ర, జయచంద్ర, రిషిత్‌లు సాధించారు. ఈ నెల 3న హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు ప్రదీప్ చేతులమీదుగా బహుమతులు, నగదు పారితోషికం అందజేశారు. పలువురు ప్రముఖులు ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. శుక్రవారం ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల ఛైర్‌పర్సన్ బండి వీణఅనిల్‌కుమార్‌రెడ్డి, డైరెక్టర్ ఎస్.లక్ష్మీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాము, సరిత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పాలేరువాగు కుంటలో ..
కాలుజారి పడి తండావాసి మృతి

నవతెలంగాణ-కోదాడరూరల్

గేదలు నీళ్ల త్రాగేందుకు పాలేరు వాగులోని కుంటలోకి దిగడంతో గేదెలను అల్లించేందుకు వెళ్లి అనంతగిరి మండలం పాలవరం తండా గ్రామానికి చెందిన ధరావత్ రాములు(75) కాలుజారి మృత్యువాత పడ్డాడు.విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు గురువారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలం వద్దకు చేరుకున్న పోలీసులు కుంట వీడియోలు,ఫొటోలు తీసుకుని వెళ్లిపోయారు. గజ ఈతగాళ్లతో వెతికే ప్రయత్నం చేయకుండా పోలీసులు వెళ్లిపోయారని బంధువులు ఆరోపిస్తున్నారు. శుక్రవారం తెల్లవారుజామున మృతదేహం కోసం గాలింపు చేపట్టగా ఐదు గంటల సమయంలో మృతదేహం లభ్యమైంది.ఉదయం 9 గంటలకు పోలీసులు వచ్చి పోస్టుమార్టం నిమిత్తం కోదాడకు తీసుకెళ్లారని, గాలింపు చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యంగా వహించిన పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కుటుంబసభ్యులు కోరారు.ఇదే విషయమై స్థానిక ఎస్సై నవీన్ కుమార్ ను వివరణ అడగగా సాయంత్రం 6 గంటల ప్రాంతంలో మాకు సమాచారం అందిందని, సమాచారం అందిన వెంటనే స్థానిక కానిస్టేబుల్స్ ఘటనా స్థలానికి పంపించానని తెలిపారు.పోలీసులు రాత్రి అయ్యే వరకు అక్కడే ఉన్నారని, చీకటి పడడంతో వెనుతిరిగారని తెలిపారు. తెల్లవారుజామున మృతదేహం నీటిపై తేలుతూ కనిపించిందని తెలిపారు. ఎక్కడానిర్లక్ష్యం వహించలేదన్నారు.

దోమల నివారణపై అవగాహన

నవతెలంగాణ-మునగాల



మండల పరధిలోని నర్సింహులగూడెంలో శుక్రవారం దోమల నివారణ పరిసరాల పరిశుభ్రతపై ఆరోగ్యశాఖ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా హెల్త్ అసిస్టెంట్ లింగం రామకృష్ణ మాట్లాడుతూ ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు.దోమలు పుట్ట కుండా కుట్టకుండా జాగ్రత్త వహించాలన్నారు.వారానికి ఒక్కసారి ఇంటిలోని నీటితొట్లు, గాబులు పూలకుండీలు,కూలర్లు, టైర్లు, నీటి నిలువలను తీసివేయాలని సూచించారు.వాడి పడేసిన కొబ్బరిబొండాలు, ప్లాస్టిక్‌టబ్బులు, వ్యర్థమైన పరికరాలు పడవేయాలనానరు.డెంగ్యూ మలేరియా చికెన్‌గున్యాబోధకాలు, మెదడువాపు బారిన పడకుండా దోమతెరలు వాడాలని తెలిపారు.ప్రజలు మరుగుదొడ్లను ఉపయోగించుకోవాలన్నారు.గాలిగొట్టాలకు జాలీలు అమర్చుకోవాలని సూచించారు..వైద్య సిబ్బంది మురికినీటి నిల్వలో దోమ లార్వా నివారణకు టెమీఫాస్ ద్రావణాన్ని చల్లారు. ప్రతి ఒక్కరూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల రక్తపరీక్షలు నిర్వహిస్తారని గుర్తుచేశారు.పాము కాటు, తేలుకాటు,కుక్క కాటుకు మందులు అందుబాటులో ఉన్నాయన్నారు.ప్రజలు వైద్య సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు కె.పద్మ ,పి.పావని, ఆశాకార్యకర్తలు జ్యోతి, రమణ,సుధారాణి, లక్ష్మీ, నాగమ్మ, విజయలక్ష్మీ పాల్గొన్నారు.

నిరుద్యోగ గర్జనకు వెళ్లకుండా అరెస్టులు



నవతెలంగాణ-మిర్యాలగూడ

హైదరాబాదులో నిరుద్యోగ గర్జన మహా ధర్నాకు నిరుద్యోగ జేఏసీ పిలుపునివ్వడంతో ప్రజా సంఘాల మద్దతు పలకడంతో. మిర్యాలగూడలో బీసీ నాయకులను టూటౌన్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వకపోవడంతో నిరుద్యోగులంతా ఉమ్మడిగా జేఏసీ ఏర్పాటు చేసుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేయడం జరిగింది గత ప్రభుత్వం ఓటమికి ఉద్యోగాలు ఇవ్వకపోవడం కూడా ఒక కారణం అనే విషయాన్ని నేటి ప్రభుత్వం మర్చిపోకూడదు రాష్ట్రంలో రోజురోజుకీ నిరుద్యోగ యువత పెరిగిపోతుండడంతో నిరుద్యోగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు గత ప్రభుత్వం నుండి ఇప్పటికి ఎంతో మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు కూడా మన తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయి యువతకు 30 సంవత్సరాలు దాటినప్పటి కూడా ఉద్యోగం రాకపోవడంతో యువత పెళ్లిళ్ల కూడా చేసుకునే పరిస్థితి లేకుండా పోయింది కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉద్యోగ నోటిఫికేషన్ ,జాబ్ క్యాలెండర్ ని విడుదల చేయాలని ఆయన అన్నారు .. బీసీ నాయకులు ఉపేందర్, గంగాధర్, హరి, నవీన్, మహేష్ తదితరులను అదుపులోకి తీసుకున్నారు.

పెదవూర : నిరుద్యోగులను మోసం చేసి 100 రోజుల్లో నిరుద్యోగ సమస్యల పరిష్కారిస్తామని చెప్పి వారికీ ఇంతవరకు సమస్యలు పరిష్కరించ లేదని నాగార్జున సాగర్ నియోజకవర్గం బీజేపీ ఎస్టీ మోర్చా అసంబ్లీ కన్వీనర్ పాల్తీ శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం నిరుద్యోగులను టీజీపీఎస్సీ ముట్టడికి వెళ్లకుండా నా లోకేషన్ ట్రేసు చేసి అక్రమంగా పాల్తితండ లో పెద్దవూర పోలీసులు అరెస్ట్ చెయడం అన్యాయమన్నారు.ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ బిజెపి ఎస్టి మోర్చా అసెంబ్లీ కన్వీనర్, పాల్తి శంకర్ నాయక్ బిజెపి పెద్దవూర మండల అధ్యక్షులు ఏరుకొండ నరసింహ, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జూలకంటి మట్టారెడ్డి, మండల నాయకులు చందా వెంకట్ రెడ్డి, పలస రవి, కోమల్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని వికలాంగుల ధర్నా

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



పెండింగ్ లో ఉన్న వికలాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కో చైర్మన్ అందే రాంబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వికలాంగుల సమస్యల ను పరిష్కరించాలని కోరుతూ విహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వికలాంగులకు 4000 నుండి 6000 వరకు వృద్ధులకు, వితంతువులకు 2 వేల నుండి 4 వేల కు పెంచుతామని కాంగ్రెస్ ప్రభుత్వం హామి ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ పింఛన్ పెంపుపై నేటికీ ఏలాంటి ప్రకటన చేయలేదని ఆరోపించారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీని అమలు చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుండి అనగా డిసెంబర్ 2023 నుండి ఈ పెంచిన పింఛన్ ఇప్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెరిక శ్రీనివాసులు, ఎమ్మెస్ పి జల్లా అధ్యక్షులుబకరం శ్రీను మాదిగ, జిల్లావ్యాప్తంగా వచ్చిన వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.